అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com



జాతీయ వైద్యుల దినోత్సవం
డాక్టర్స్ డే

ప్రత్యేక అనుబంధం | సోమవారం | 01 జులై | 2024 | నిజామాబాద్-కామారెడ్డి

వైద్య వృత్తి ఓ అద్భుతం

- ప్రాణం పోసే సదావకాశం
- వైద్య పితామహుడు 'బిసి రాయ్'
- మహమ్మారి ఏదైనా ముందు వరుసలో వైద్యులే
- నేడు డాక్టర్స్ డే

నవతెలంగాణ-నిజామాబాద్/ఆర్మూర్

మానవ సేవే మాధవ సేవ అనే నానుడి వైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్పవచ్చు. ప్రజలు కనిపించని భగవంతునికి కంటే ఆరోగ్యం బాగుచేసిన వైద్యుడినే భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు. అలాంటి దర్శానికతకు నిలువెత్తు నిదర్శం బిసి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులుగా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహాను భావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్థకత వుంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్యవృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి నవతెలంగాణ ప్రత్యేక కథనం..

3లో..

సీజనల్ వ్యాధుల కట్టడికి కృషి

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- కామారెడ్డి ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్



6లో..

పరిసరాల పరిశుభ్రతతో
సీజనల్ వ్యాధులు దూరం

- డెంగ్యూ కేసులు నివారిస్తున్నాం
- పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం
- ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలపై ఎప్పటికప్పుడు చర్యలు
- నిజామాబాద్ డీఎంఅండ్‌హెచ్‌వో డా.తుకారం రాథోడ్



డా.తుకారం రాథోడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సగం రోగాలు దరి చేరవనినిజామాబాద్ డీఎంఅండ్‌హెచ్‌వో డా.తుకారం రాథోడ్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. డెంగ్యూ కేసుల కట్టడికి రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా కేసు నమోదు అయితే వెంటనే పరిసర ప్రాంతాల్లో టెస్టులు నిర్వహించి కట్టడి చేస్తున్నట్టు తెలిపారు. ఫ్రై డే డ్రై డే పాటిస్తే డెంగ్యూ కేసులు నివారించవచ్చని తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలపై ఫిర్యాదులు అందినవెంటనే విచారణ చేపట్టి కలెక్టర్ ఆదేశాను సారం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

10లో..

దంత సమస్యలను
నిర్లక్ష్యం చేయొద్దు

● డెంటల్ సర్జన్ ఎస్.నిహార్



డెంటల్ సర్జన్ నిహార్

నవతెలంగాణ-ఆర్మూర్

దంత సంబంధిత సమస్యల కారణంగా ఇతర జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని, ఈ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణంలోని మధు డెంటల్ కేర్ వైద్యులు ఎస్. నిహార్ తెలిపారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులు ముందుగా నోటిని పరిశీలిస్తారని, దంతాలు అనారోగ్యానికి గురైతే అది శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రాణాలు కాపాడే ప్రతి వైద్యునికి కృతజ్ఞత పాటించాల్సిన రోజు ఇది అని అన్నారు. రోజుకి రెండు సార్లు సరైన బ్రషింగ్ టెక్నిక్ ద్వార బ్రష్ చేసుకోవాలని, మౌత్ వాష్ చేసుకోవాలని సూచించారు ఎలాంటి దంత సమస్యలైన వీలినంత త్వరగా దంత వైద్యున్ని సంప్రదించాలన్నారు. నోట్లో వేలు పెట్టుకునే అలవాటు వల్ల ఎత్తు పళ్ల వచ్చే ప్రమాదం ఉందని సూచించారు. మృదువైన లేదా మధ్యస్థ బ్రష్ మాత్రమే వాడాలని, రోజుకు మూడు నుండి నాలుగు లీటర్ల నీళ్ల తాగాలని సూచించారు.

సోషల్ మీడియా వైద్యం ప్రాణ సంకటమే

● సొంతవైద్యం చేసుకోవద్దు
● రిషిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్మూర్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రస్తుతం యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ సహ అన్ని సామాజిక మధ్యమాల్లోనూ వైద్య సమాచారం విచ్చలవిడిగా ప్రచారం అవుతుంది. ఎలాంటి సమస్యలకైనా సలహాలు ఇచ్చే వాళ్ళు ఎక్కువైపోయారు. ఫలానా జబ్బుకు ఫలానా మందు వాడితే వెంటనే తగ్గిపోతుంది అంటూ ఊరు పేరు లేని పోస్టులు సైతం ఇటీవల బాగా పెరిగిపోయాయి. ఇలాంటి సొంతవైద్యంతో అనారోగ్యాలను కొనితెచ్చుకోవద్దు. నేడు వైద్యుల దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణ కథనం..

ఆహారం విషయంలో శృతిమించి..

ప్రస్తుతం సోషల్ మీడియా పుణ్యమని ఆహారం విషయంలో ఏది తినాలి ఏది తినకూడదని అయోమయ పరిస్థితి నెలకొంది.. దశాబ్దాలుగా తింటున్న ఆహారం సరైనది కాదంటూ విస్తృత ప్రచారం జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయం ఏంటనే విషయంలో ఒకరు చిరుధాన్యాలు తినమంటే, మరొకరు కిటోను మించింది లేదంటున్నారు ..ఇవేమీ కాదు కార్బోహైడ్రేట్ డైట్ మంచిదంటూ మరొకరు వాదిస్తున్నారు.. ఒకరు మాంసాహారం పూర్తిగా మానేయమంటే మరొకరు అది తప్పంటున్నారు. ఫ్యాట్ డైట్, వెజిటేరియన్, డయాబెటిక్ డైట్ అంటూ కుప్పల కుప్పలుగా ఆహార పద్ధతులు వచ్చేశాయి.

సోషల్ మీడియా వైద్యం ప్రమాదకరం..



కొందరు సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు పోస్టులు చూసి సొంతంగా మందులు వాడుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం. అవసరంగా మోతాదుకు మించి మందులు వాడితే శరీరంలోని అవయవాలపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయి. కొందరు బిపి, షుగర్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏళ్లుగా ఒకే మోతాదు మందులు వాడుతున్నారు. కనీసం 6 నెలలకు ఒకసారి వైద్యుని వద్ద సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి..

డాక్టర్ వెంకట్ గౌడ్, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్, రిషిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్మూర్.

చిన్న చితక జబ్బుల దగ్గరినుండి..

ప్రస్తుతం సామాజిక మధ్యమాల్లో శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చిన మందులను సూచిస్తున్నారు. చిన్న చితక జబ్బుల దగ్గరి నుంచి తీవ్రమైన గుండె జబ్బులు, క్యాన్సర్ వరకు అన్నింటికీ రకరకాల మందులను సూచిస్తూ సామాజిక మధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. వీటిలో అల్లోపతి నుంచి ఆయుర్వేదం హెూమియో మందుల వరకు అన్ని ఉంటున్నాయి. వీటిలో ఏది నిజమో ఏది అబద్ధమో గుర్తించలేని పరిస్థితి వచ్చేసింది. మధుమేహం అదుపులో ఉండాలంటే ఏం తినాలి.. రక్తపోటును నియంత్రించే ఆహారం ఏంటి.. గుండె జబ్బులకు దూరంగా ఉండాలంటే ఏం తినాలి.. ఇలాంటి ప్రశ్నలను ఏ సామాజిక మధ్యమాలు లైవ్ చేసి వెతికిన వందరకాల సమాధానాలు ప్రత్యక్షమవుతాయి. కచ్చితంగా ఏది తినాలి అనేది శాస్త్రీయంగా పరిశోధనలు చేసి చెప్పినవి ఒకటో ఆరు ఉంటాయి ..కానీ ఈ తప్పుడు సమాచారంలో పడి ఏది నిజమో ఏది అబద్దమో నిర్ణయించుకోలేని పరిస్థితి ఎదురవుతోంది.

వైద్యుల సలహాలతోనే..

వైద్యులు సూచించిన మందులను వాడాలి. రోజు వందల మంది రకరకాల అనారోగ్య సమస్యలతో వైద్యుల వద్దకు వస్తుంటారు. జబ్బులపై వారికి ఉన్నంత పరిజ్ఞానం సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టే వారికి ఉండదు.

నరాలు చాలా కీలకమైనవి

● నరాల వైద్య నిపుణులు
డాక్టర్ నిష్కల్ ప్రభు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మనిషి శరీర అవయవాల్లో ముఖ్యంగా నరాలు చాలా కీలకమైనవని, దాని ద్వారానే అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని నరాల వైద్య నిపుణులు డాక్టర్ నిష్కల్ ప్రభు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణ తెలుగు దినపత్రికతో ఆయన మాట్లాడుతూ.. నరాల సమస్యలు రావడంతో పక్షవాతం, మెడ నొప్పి, నడుము నొప్పి, తల తిప్పడం, మైగ్రేన్, నరాలలో రక్తం గడ్డ కట్టడం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. జీబీ సిండ్రోమ్, పార్కింగ్ సెన్స్ సిండ్రోమ్ వంటివి తగ్గిపోవడంతో షుగర్ వ్యాధి, నరాల బలహీనత వల్ల తిమ్మిర్లవల్ల ముందుగా షుగర్ పాదాలకు 70 శాతం వస్తుందని అన్నారు. అందుకు షుగర్ కంట్రోల్ చేసుకోవాలని సూచించారు. నరాల సమస్య ఎదురైనప్పుడు మందులు తీసుకోవాలని వివరించారు. ఆల్కహాల్ తీసుకోవడంతో నరాలు ఎక్కువగా డ్యామేజ్ అయ్యే అవకాశాలుంటాయని, ధూమపానం చేయడంతో నరాల్లో రక్తం గడ్డ కట్టే అవకాశాలు, దాంతోపాటు బ్రెయిన్‌కి రక్తం సక్రమంగా అందించకపోవడం వంటి ఏర్పడతాయని అన్నారు. పని ఒత్తిడి వల్ల మెడ నొప్పులు, నడుము నొప్పులు, మైగ్రేన్ వంటి సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల తినే ఆహారంలో జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ నరాల వ్యాధులు రావడానికి ముఖ్యంగా ఎరువులు, పురుగు మందులు వాడిన ఆహార పదార్థాలు తీసుకోవడమే కాకుండా అర్ధరాత్రి అయినా నిద్రపోకుండా ఫోన్లు చూస్తూ, కంటి పైన భారంతో పాటు మెదడుకు కూడా ఒత్తిడి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. వర్షాకాలంలో పొటాషియం తగ్గిపోయి కండరాల నొప్పులు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. పొటాషియం తగ్గకుండా ఉండేందుకు అరటి పండ్లు, కొబ్బరి బోండాలు, లైమన్ జ్యూస్ వంటి ఆహారాలను తీసుకోవడంతో పొటాషియం తగ్గకుండా ఉంటుందని వివరించారు.

దోమలు దరిచేరకుండా
చర్యలు తీసుకోవాలి

● మాలపల్లి యూపీహెచ్‌సీ
మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వర్షాకాలం ప్రారంభం కావడంతోనే పరిసార ప్రాంతాలు నీటి నిల్వలు ఉండడంతో, ఆ నీటి నిలువల లో దోమలు పెరిగి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, దోమలు దరిచేరకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు రకాల చర్యలను తీసుకుంటుందని మాలపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణ తెలుగు దినపత్రికతో ఆయన మాట్లాడారు. మలేరియా, టైఫాయిడ్ జ్వరాల కంటే ఎక్కువగా డెంగ్యూ జ్వరంతో చాలా ఇబ్బందులు పడవలసిన అవసరం ఏర్పడుతుండటంతో ముందస్తు చర్యగా ఐదు సంవత్సరాలుగా ఏ ఏ ప్రాంతాల వారికి డెంగ్యూ సోకిందో ఆ ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా నీటి నిల్వలు లేకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను ఆశ వర్కర్లు, ఏఎన్ఎం సూచించిన ప్రాంతాలను మున్సిపల్ శాఖకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. నీరు ఎక్కువగా నిలువలు ఉన్న ప్రాంతాల్లో 'ఆయిల్ బాల్స్' వేసి దోమలు పెరగకుండా చర్యలు, గుడ్లు పెట్టిన లార్వా దశలోనే అవి చనిపోయే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దోమలు గుడ్లు పెట్టిన వారం రోజులకే దోమలుగా మారే అవకాశాలు ఉంటాయని, అందుకు డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్న డెంగ్యూ సోకిన ప్రాంతాల్లో ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

డ్రైడే డ్రైడే కార్యక్రమంలో మురికి నీరు, మంచినీరు అయినా ఏది అయినా వారం రోజుల నిల్వ ఉంటే ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. (టైగర్ అనాఫిలిస్ మస్కిటోస్) దోమలు పగలు సమయంలో కుట్టడంతో డెంగ్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.

అందుకు ఈ సీజన్లో ఫుల్ డ్రెస్‌తో రక్షణ పొందే విధంగా ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలిపారు. తలనొప్పి, నీరసం ఉన్నట్లయితే డెంగ్యూ లక్షణాలు ఉన్నాయా.. అనే రక్త పరీక్షలు చేయించుకుని తెలుసుకోవాలని అన్నారు. రక్త పరీక్షలో ప్లేట్‌లెట్స్ తగ్గుతున్నాయని, దానిని కూడా రక్తపరీక్షలు ద్వారా తెలుసుకొని సరైన, సక్రమమైన వైద్యం అందించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సాధారణంగా మనిషి శరీరంలో ప్లేట్‌లెట్స్ 1.5 నుండి 4 లక్షల వరకు మధ్యలో ఉండాలని అన్నారు. దానికంటే తగ్గినప్పుడు అయితే చికిత్స అందించడం జరుగుతుందని, ముఖ్యంగా 50 వేల కంటే తక్కువ ప్లేట్‌లెట్స్ ఉన్నయెడల ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, చికిత్స పొందుతూ వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే చివరికి మృత్యు వాత పడే అవకాశం కూడా ఉంటాయని తెలిపారు. ఇప్పటివరకు డెంగ్యూ వచ్చిన వారిలో ఒకటి శాతం డెత్ రేటుగా ఉందని అన్నారు.

చిన్న జాగ్రత్తలతోనే..
పెద్దపెద్ద అనారోగ్యాలు దరిచేరవు

● ఆశ హాస్పిటల్ వైద్యులు
చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-ఆర్మూర్

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చిన్నచిన్న జాగ్రత్తలు పాటించక పోవడంతో పెద్దపెద్ద అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పట్టణంలోని పెర్కిట్ ఆశ మల్టీ స్పెషాలిటీ వైద్యులు చంద్రశేఖర్ రెడ్డి నవతెలంగాణ కు తెలిపారు.. నేడు వైద్యుల దినోత్సవం సందర్భంగా తమ ప్రాణాలను పణంగా పెట్టి రోగుల సేవలో తరిస్తున్న సహచర వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాంతులు, విరేచనాలు, వైరల్ ఫీవర్, డెంగ్యూ, డయేరియా వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ముఖ్యంగా డయేరియా వస్తే నీళ్ల విరోచనాలు, కడుపు నొప్పి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఎక్కువగా విరోచనాలు రావడం వల్ల శరీరంలో నీరు తగ్గిపోయి కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. గోరువెచ్చని నీటిలో ఉప్పు నిమ్మకాయ కలిపి తాగాలని అన్నారు. జ్వరం ఎక్కువగా రావడం ఒళ్ళు నొప్పులు, రెండు మూడు రోజుల తర్వాత ప్లేట్‌లెట్స్ పడిపోయి చర్మంపై ఎర్రటి దుద్దుర్లు వస్తాయని, కడుపునొప్పి బీపీ తగ్గడం లాంటివి ఏర్పడతాయని తెలిపారు. దోమల వల్ల డెంగ్యూ వ్యాపిస్తుందని, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, వేడి పదార్థాలు తాజా పండ్లను తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వైద్యుల సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు.

వైద్య వృత్తి ఓ అద్భుతం

నవతెలంగాణ-నిజామాబాద్/ఆర్మూర్

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నతమైన సంకల్పం గల గొప్ప వ్యక్తి డాక్టర్ బిసి రాయ్. డాక్టరు బిదాన్ చంద్రరాయ్ వైద్య పరంగానేగాక రాజకీయంగాను ప్రతిభను కనపరిచిన మానవతావాదిగాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహిం చారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి బిసి రాయ్ జన్మదినం, వర్థంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహోన్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్య వృత్తిని పవిత్రంగా భావించిన డాక్టర్ బిసిరాయ్ జాతిపిత మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యునిగా పని చేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశయంగా ఎంచుకున్నారు.

బీహార్ రాష్ట్రంలోని బంకిపూర్‌లో ప్రకాష్‌చంద్రరాయ్, అగోరకామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మించారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణులయ్యారు. 1908లో ఎమ్‌డి పాసయ్యారు. 1911లో ఎఫ్ఆర్‌సిపి పరీక్ష, అదే సంవత్సరంలో ఎఫ్ఆర్‌సిఎస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మాతృదేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలను నిర్వహిం చారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్‌కు ఎడిటర్‌గా పనిచేశారు. 1929-30 సంవత్స రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కలకత్తా కార్పొరేషన్‌కు మేయర్‌గా ఎన్నికయ్యారు. 1937-38లో ఐఎంఎ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రొవిన్సి యల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలకత్తా యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ మృతి చెందారు. ఆయన జీవిత గమనంలోని అనుక్షణం ప్రజాసేవకు ప్రాధాన్యతనిచ్చి మానవతా వాదాన్ని చాటిన సేవా ప్రదాత డాక్టర్ బిసి రాయ్‌ని నేడు స్మరించుకుందాం. అయన అడుగు జాడల్లో ప్రతి వైద్యుడి నడిచి ప్రజాసేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.

అమ్మ జన్మనిస్తే.. డాక్టర్‌తో పునర్జన్మ

డాక్టర్.. స్టెతస్కోప్ పట్టుకున్న సైనికుడు. శత్రుమూకల నుంచి దేశ ప్రజలను కాపాడేందుకు సరిహద్దుల్లో ఆ సైనికులు పోరాటం చేస్తుంటే.. అదే దేశ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశంలో డాక్టర్లు కృషి చేస్తున్నారు. రోగుల బంధువుల నుంచి దాడులు జరుగుతున్నా.. రోగులకు ఆయుష్షు నింపేందుకు ముందుకు కదులుతున్నారు. ఈ క్రమంలో కుటుంబాలను, బంధువులను, శుభకార్యాలను సైతం కాదని వైద్యవృత్తిని ప్రథమ ప్రాధాన్యతగా నిర్వర్తిస్తున్నారు. ప్లేగూ, ఫ్లూ, కోవిడ్, ఎబోలా, ఎయిడ్స్ మహమ్మారి ఏదైనా దాన్ని తరమికొట్టే పోరాటంలో వైద్యులు ముందున్నారు.

సమాజంలో వైద్యులకు ప్రత్యేకమైన గౌరవం ఉంది. వైద్యో నారాయణ హరి అని వైద్యులను దేవుళ్ళతో సమానంగా కొలుస్తున్నారు. అమ్మ జన్మనిస్తే.. ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి వైద్యులు పునర్జన్మని ఇస్తారు. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడేది వైద్యులు. కోవిడ్ మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ రోగులను కాపాడారు. ఈ క్రమంలో కుటుంబాలకు దూరమయ్యారు. ఒంటరి జీవితాలు గడిపారు. కొంతమంది కోవిడ్ బారినపడ్డా.. కోవిడ్ వార్డుల్లో చికిత్సలు కొనసాగించారు. జిల్లాలో రెండో వేవ్‌లో చాలా మంది డాక్టర్లు కోవిడ్ బారినపడ్డారు. ఆక్సిజన్లు అందక రోగులు కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతుంటే వైద్యులు తల్లడిల్లారు. అయినప్పటికీ.. ఏ ఒక్కరూ వెనక్కి తగ్గకుండా మహమ్మారి నుంచి జనాలను బయటపడేశారు.

బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆదర్శం

- సుఖ ప్రసవం చేయడమే లక్ష్యం
- దేశంలో గుర్తింపు.. రాష్ట్రంలో ఏకైక ఆసుపత్రి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కార్పొరేట్ దవాఖానాలకు ధీటుగా బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రి దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి వైద్య బందం సమిష్టి కషితో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ అధికారులతో, ప్రజలతో ప్రశంసలు పొందుతున్నారు.

బాన్సువాడ నియోజకవర్గంలో 1997 బాన్సువాడ ఏరియా ఆసుపత్రిని ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని 9 మండలాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి రోగుల సంఖ్య దినదినం పెరగడం, ఏరియా ఆసుపత్రిలో గర్భిణీల, చంటిపిల్లల సంఖ్య పెరగడంతో ఇబ్బందిగా మారింది. ఈ తరుణంలో రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కషి తీసుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాన్సువాడ పట్టణ కేంద్రంలో 20 కోట్ల రూపాయలతో అది నూతన మాతా శిశు ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఆస్పత్రి ఏర్పాటు జరిగిన రోజు నుంచి నిత్యం వందల సంఖ్యలో గర్భిణీలు వస్తున్నారు. ప్రతి నెల 350 నుంచి 400 వరకు సుఖ ప్రసవాలు చేస్తున్నారు. ఈ ఆస్పత్రిలో ప్రత్యేకంగా అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎలా తాగించాలి వారి ప్రయోజనాలు వివరిస్తూ బాలింతలకు చైతన్యం పరుస్తున్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన గర్భిణులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన అనేక మంది హైరిస్క్ గర్భిణులు చివరి క్షణంలో బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రిలో గైనకాలజీ వైద్యుల ప్రత్యేక వైద్య సేవల వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా సుఖ ప్రసవం అవుతున్నాయి.

వైద్యులు, సిబ్బంది నిత్యం కాన్పుల విభాగంలో అందుబాటులో ఉండి గర్భిణులపై ప్రత్యేక దష్టి సారించి సుఖప్రసవాలు చేస్తున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ ఓపీ వైద్య విభాగానికి 250 మందికి పైగా గర్భిణులు, గర్భసంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు చికిత్స కోసం వస్తున్నారు. ప్రతిరోజూ 10 నుంచి 20 కాన్పులు జరుగుతున్నాయి.



ప్రతిరోజూ వైద్య సేవలు..

బాన్సువాడ మాతా శిశుఆసుపత్రి గైనకాలజీ వైద్య విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజూ ఓపీ వైద్య విభాగంలో గర్భిణులకు సేవలందిస్తున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే గర్భిణులకు కాన్పుల విభాగంలో 24 గంటలూ వైద్య సేవలందిస్తున్నారు.

హైరిస్క్ అయినా సురక్షిత కాన్పే..

గైనకాలజీ వైద్యులు నిత్యం హైరిస్క్ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ ఎంత పెద్ద మొత్తంలో రిస్క్ ఉన్నప్పటికీ సురక్షిత కాన్పే లక్ష్యంగా వైద్య సేవలందిస్తున్నారు. లక్షలాది రూపాయల ఖరీదు చేసే వైద్యసేవలన్నీ కూడా పూర్తి ఉచితంగా అందిస్తున్నారు. హెచ్ఐవీ, హెచ్‌సీవీ, టీబీ, గుండె సమస్య, ఇతర అనారోగ్య సమస్యలతో గర్భం ధరించి ప్రాణాపాయ స్థితిలో చికిత్స కోసం వచ్చే ప్రతి హైరిస్క్ కేసును చాలెంజ్‌గా తీసుకుంటూ ఎంతో మంది పేద తల్లుల ముఖంలో ఆనందం వెల్లివిరిసేలా చేస్తున్నారు.

దేశంలోనే ఆదర్శ ఆసుపత్రిగా గుర్తింపు..

ప్రతిష్ఠాత్మకమైన బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్-గ్రేడ్-1 సర్టిఫికెట్ ఇచ్చారు. ప్రారంభించిన ఏడాదిన్నరలోనే బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్ గ్రేడ్ రావడం పట్ల అప్పటి ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అక్రిడేషన్‌కు ఎంపికైన బాన్సువాడ ఎంసీహెచ్ భారతదేశంలోని మొదటి తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి కావడం మన గర్వకారణం. ఈ అవార్డు రావడానికి కషి చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, నర్సులు, ఆయాలు, ఏఎన్ఎంలు ఇతర సిబ్బందికి నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.



బాన్సువాడ పట్టణంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం

మెరుగైన వైద్యం అందిస్తున్నాం..

మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో అన్ని హంగులతో కొత్త ఆసుపత్రి నిర్మించారు. గర్భిణులకు అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడంతోపాటు, అత్యంత క్లిష్టమైన కాన్పులు సైతం ప్రతిరోజూ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మాతా శిశు సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎంసీహెచ్ (మాతాశిశు సంరక్షణ వార్డు) నిర్మాణంతో కార్పొరేట్ కంటే మరింత ధీటుగా గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందుతున్నాయి.


- డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్

కరోనా సమయంలో ఉచిత సేవ

నవతెలంగాణ-ఎడపల్లి

అతి భయంకరమైన వ్యాధి కరోనా సమయంలో ఎడపల్లి మండల పిఎంపి వైద్యులు ప్రజలకు కరోనాపైన అవగాహన కల్పిస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఎంతో కషి చేశారు. గ్రామీణ ప్రాంతాలలో మాత్రం పీఎంపీ వైద్యులు ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచిత సేవలను అందిస్తూ మాస్కులను కూడా పంపిణీ చేశారు. కరోనాను కట్టడి చేయడంలోనూ పిఎంపి వైద్యులు ఎంతో కృషిచేశారు. అప్పటి కలెక్టర్ నారాయణరెడ్డి ఎడపల్లి మండలంలో విస్తతంగా పర్యటిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని కరోనా సోకకుండా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు పిఎంపి వైద్యులను అప్రమత్తం చేశారు. అటు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఇటు పిఎంపి ఎడపల్లి మండల అసోసియేషన్ వైద్యులు సంయుక్త ఆధ్వర్యంలో కరోనాను కట్టడి చేశారు. మనిషికి మనిషి దూరంగా ఉండాలంటూ, ఒకరి పళ్లెంలో ఇంకొకరు తినకూడదని, తుమ్మినా.. దగ్గినా.. తప్పకుండా మాస్కులు వాడాలని ప్రజలకు సలహాలు సూచనలు అందించారు. కరోనా సమయంలో చుట్టుపక్కల గ్రామాలు వారు కూడా తమ తమ గ్రామాల్లోకి రానివ్వకుండా కట్టుబాట్లు చేశారు. అయినప్పటికీ పిఎంపి వైద్యులు కరోనా కట్టడికి తీసుకున్న చర్యలు చాలా గొప్పవని చెప్పవచ్చు.

ప్రజలకు సేవ చేయడంలో సంతృప్తి



కరోనా అతి భయంకరమైన వ్యాధి. 2019, 2020 కాలంలో ప్రజలను చిన్నారులను ప్రజలను నిద్రపోనివ్వలేదు. తుమ్మినా.. దగ్గినా కరోనా సోకిందనే భయం ఉండేది. పి.ఎం.పి ఎడపల్లి మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశాం.

- పి.ఎం.పి ఎడపల్లి మండల అసోసియేషన్ కార్యదర్శి చింత శ్రీనివాస్

ఎనలేని సేవలు



కరోనా కాలంలో పీఎంపీలు ఎనలేని సేవలు చేశారు. కరోనా లోనే కాకుండా ప్రస్తుతమూ పి.ఎం.పి ఎడపల్లి మండల అసోసియేషన్ గ్రామీణ ప్రాంత రోగులకు ఉచిత సేవలను అందిస్తుంది. అవసరం ఉన్నవారికి గోలీలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.

- బట్టు హన్మాండ్లు, పిఎంపి ఎడపల్లి మండల అసోసియేషన్ అధ్యక్షులు

40 సంవత్సరాలుగా వైద్య సేవలు

- భీమ్‌రాజ్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో అధునాతన సేవలు

నవతెలంగాణ-లింగంపేట్



మండల ప్రజలకు 40 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నానని డాక్టర్ భీమ్‌రాజు తెలిపారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. 'మండల ప్రజలకు 40 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నాను. అంతేకాకుండా పేదలకు ప్రతి శుక్రవారం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నాను. అందరి సహకారంతో వైద్యరంగంలో ముందుకెళ్తున్నాం. రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలోని గిరిజనులు, మారుమూల ప్రాంతవాసులకు నేరుగా గ్రామానికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి భరోసా నింపుతున్నాం.' అని తెలిపారు.

'లింగంపేట్ మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా మా 'భీమ్‌రాజ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ఉంది. జనరల్, ఎమర్జెన్సీ, సర్జికల్, క్రిటికల్ కేర్ సెంటర్‌ను అధునాతన పరికరాలతో ఏసీ ఆపరేషన్ థియేటర్, స్పెషల్ రూమ్స్, ఈసిజీ, ల్యాబ్, ఐసియు, పల్స్ ఆక్సిమీటర్, 24 గంటల ఫార్మసి సేవలు తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి. మండల ప్రజలకు ఇక్కడే మంచి వైద్యం అందిస్తున్నాం. మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నాం. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. నిరుపేదలకు తక్కువ ఖర్చుతోనే మంచి వైద్యం అందిస్తున్నాం.' అని తెలిపారు.



హాస్పిటల్ ప్రత్యేకతలు..

ప్రతి శుక్రవారం నిరుపేదలకు తమ హాస్పిటల్ నందు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. అదేవిధంగా సామాజిక సేవలో భాగంగా పేదలకు పూర్తి ఉచిత వైద్యం అందజేస్తాం.

సీజనల్ వ్యాధులపట్ల అగ్రత్తగా ఉండాలి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ భీమ్‌రాజు తెలిపారు. కావున ప్రజలు తాగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటి చుట్టూ నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే తద్వారా దోమలు ఏర్పడి డెండ్యూ, మలేరియా, టైఫాయిడ్, కలరా, వీరేచనలు, చికెన్ గుణ్య వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే వర్షాకాలంలో గోరువెచ్చని నీటినే తాగాలన్నారు. దోమల నుంచి రక్షణ కోసం దోమ తెరలను వాడాలని సూచించారు.

వైద్యులు మరోజీవితాన్నిస్తారు..

- ఆరోగ్య సేవలో నిజామాబాద్
- మల్టీస్పెషాలిటీ సేవలు
- జూలై 1 ఎందుకంటే....

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి ప్రఖ్యాత వైద్యుడు బీదాస్ చంద్రరా యు (బిసి రాయ్) జయంతి రోజును డాక్టర్స్‌డేగా నిర్వహిస్తారు. ఈయన 1882 జులై 1న బీహార్ రాజధాని పాట్నా జిల్లాలోని బికిన్ పూర్‌లో జన్మించారు. కలకత్తా మెడికల్ కాలేజీలో వైద్యంలో డిగ్రీ పొందిన ఆయన లండన్‌లో ఉన్నత విద్య అభ్యసించారు. ప్రపంచం గర్వించే ఫిజీషియన్‌గా పేరు పొందారు. రాయ్‌కి ప్రభుత్వం 1961లో భారతరత్న అవార్డుతో సత్కరించింది. 1962 జూలై 1న మరణించాడు. ప్రముఖ వైద్యులుగా, విద్యావేత్తగా, స్వతంత్ర సమరయోధునిగా, సామాజిక కార్యకర్తగా, ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. మహాత్మా గాంధీకి వ్యక్తిగత ఫిజీషియన్‌గా పని చేశారు. ఆయన జయంతిని పురస్కరించుకొని మన దేశంలో డాక్టర్స్‌డేగా నిర్వహిస్తున్నారు.

పెరిగిన వైద్యసేవలు..

గత దశాబ్ది కాలంగా ఆరోగ్య సేవలోనూ అన్నపూర్ణగా పేరొందిన నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు కామారెడ్డి, బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాలలో వైద్యరంగంలో గణనీయంగా సేవలు పెరిగాయి. మారుతున్న జీవనశైలి ఆహా ంపు అలవాట్లు వంటి ఇతర కారణాలతో వివిధ రకాల వ్యాధులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దీంతో స్పెషాలిటీ వైద్య నిపుణుల అవసరం పెరిగింది. ఈ సమయంలో ఆయా నిపుణులు ఆసుపత్రులు ఏర్పాటుచేసి ప్రజల వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోని దవాఖానాలు కామారెడ్డి, మెట్‌పల్లి, కొరుట్ల, నిర్మల్ సహా నాందేడ్ జిల్లాలోని సమీప ప్రాంతాల ప్రజలకు బాసటగా నిలుస్తున్నాయి. ఇక్కడే పలు రకాల వ్యాధులకు చికిత్స లభిస్తుంది. యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలోను మహారాష్ట్రతో పాటు ఇతర జిల్లాల రోగులు, జిల్లా కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకున్నారు.

నవతెలంగాణ-ఆర్మూర్

సమాజంలో వైద్యులకు ప్రత్యేకమైన గౌరవం ఉంది. వైద్యో నారాయణో హరి అని వైద్యులను దేవుళ్ళతో సమానంగా కొలుస్తున్నారు. అమ్మ జన్మనిస్తే ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి వైద్యులు మరోజన్మని ఇస్తారు. నాడి పట్టి రోగి దిగులును దూరం చేస్తారు. సేవా భావంతో పనిచేస్తూ ఎందరో వైద్యులు ప్రజల మన్ననలు పొందారు.



పెరుగుతున్న వ్యాధులు..

ఇటీవల కాలంలో జీవనశైలిలో మార్పులవల్ల వ్యాధులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ ప్రధానమైనవి. వీటిలో మధుమేహం, రక్తపోటు అదుపులో లేక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ప్రధానంగా గుండె, మూత్రపిండాల పనితీరులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

వైద్యులు అందించిన సేవలు వెలకట్టలేనివి



కోవిడ్ 19 మహమ్మారి సృష్టించిన కల్లోలం అంతా ఇంతా కాదు.. వైద్య రంగాన్నే కుదిపేసింది. కరోనా కష్టకాలంలో వైద్యులు అందించిన సేవలు వెలకట్టలేనివి. విపత్తు వేళ రెండు జిల్లాల్లో వైద్యుల సిబ్బంది సేవలు ప్రశంసనీయం. డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

జి. అజయ్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు ఆర్మూర్

ఆర్మూర్ కేంద్రంగా..

జిల్లాలోని డివిజన్ కేంద్రంగా పట్టణం లో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోనే 30 పడకల ఆసుపత్రిలో అత్యధిక కాన్పులతో ప్రత్యేక గుర్తింపు పొంది ప్రాంతీయ ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయింది. గత కొన్ని సంవత్సరాల నుండి అధిక సాధారణ కాన్పులు జరగడం విశేషం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,, పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నుండి వెళ్లే దారిలో గల ప్రైవేటు ఆసు పత్రులు, మామిడిపల్లి చౌరస్తా నుండి పెరికిట్ వెళ్లే దారిలో గల ఆసుపత్రుల్లో వైద్యులు నిర్విరామ సేవలు అందిస్తున్నారు.

అందుబాటులోకి స్పెషాలిటీ సేవలు..

విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు గంటలోపు సరైన వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు అని వైద్యులు చెబుతున్నారు. గత పది సంవత్సరాల క్రితం వరకు గుండెపోటు వస్తే నేరుగా హైదరాబాదుకు వెళ్లాల్సి ఉండేది. సుమారుగా నాలుగు గంటల ప్రయాణం.. ఆలోగా పరిస్థితి విషమించేది. అలాంటి పరిస్థితులు అధిగమించేలా జిల్లా కేంద్రాలతోపాటు పలు డివిజన్‌లలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్ స్థాయిలో దవాఖానాలు నెలకొల్పారు. కార్డియాలజీ ,న్యూరో, గ్యాస్ట్రో, ఇంట్రాలజీ, నెఫ్రాలజీ నిపుణులు సైతం అందుబాటులో ఉన్నారు.

గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్

నవతెలంగాణ-ఆర్మూర్



గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ.. రోగుల జీవితాల్లో వెలుగులు నింపే వారే వైద్యులని నాడిపట్టి రోగి దిగులును దూరం చేస్తారని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లలు,, పెద్దవారు సీజనల్ వ్యాధులు సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. నీరు ఎక్కువగా నిల్వ ఉండే వాటర్ ట్యాంకులు, గుంతలు, టైర్లు, కొబ్బరి బొండాలు వీటిలో ఎడిస్ దోమ ఉత్పత్తి అవుతుందని అన్నారు. దీని ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా వస్తుందని. వీటిని ఎక్కువగా వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఎక్కువగా ఓఆర్ఎస్, ద్రవపదార్థాలు తీసుకోవాలని, జ్వరం తగ్గనప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు.

చిన్నారులకు ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లలో నీళ్లు ఇవ్వొద్దు

- ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె శివరాజ్

నవతెలంగాణ-ఆర్మూర్



పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లలో నీళ్లు ఇవ్వవద్దని, దీంతో ఇన్ఫెక్షన్ వస్తుందని స్టీలు, రాగి బాటిళ్లు ఆరోగ్యానికి మంచివని పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు జె. శివరాజ్ అన్నారు. వైద్య వృత్తిలో అంకితభావం ఎంతో అవసరమని. సేవా దృక్పథం ఉంటేనే ఈ రంగంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. మనం తాగే నీటిలో 150టిడిఎస్ ఉండాలని అంటే మినరల్స్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా మార్కెట్లోని వాటర్ ప్లాంట్లలో కనీసం 50 నుండి 60 కూడా టీడీఎస్ ఉండడం లేదని అన్నారు.. సీజనల్ వ్యాధుల దృశ్యా వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలని, బయట ఫుడ్డు, ఫాస్ట్ ఫుడ్ తినవద్దని, ఇంటి భోజనమే మంచిదని సూచించారు.

చిన్నారుల ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు పాటించాలి

- పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ జె. అమిత

నవతెలంగాణ-నందిపేట్



మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సుఖీభవ ఆసుపత్రి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె.అమిత్ సూచించారు. ఆదివారం డాక్టర్స్ డే పురస్కరించుకొని నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాకాలంలో చిన్నపిల్లలకు డెంగ్యూ, మలేరియా వ్యాధి తొందరగా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఖచ్చితంగా మన చుట్టూ ఉన్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఉదయం, సాయంత్రం పిల్లల చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలన్నారు. పిల్లలకు ఐదారు రోజులకు మించి జ్వరం తీవ్రంగా ఉండడం, 102 జ్వరంతో బాధపడి కోలుకున్న ప్లేటెట్లు తగ్గిపోవడం, దద్దుర్లు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, కడుపునొప్పి, రక్తం చిక్కబడటం ఉన్నట్లయితే డెంగ్యూ జ్వరం సోకిందని నిర్ధారించుకొని తగిన చికిత్స పొందాలన్నారు. మలేరియా వ్యాధి సోకకుండా బయటి తినుబండారాలు తగ్గించాలన్నారు. చల్లటి నీరు స్వీట్లు తీసుకోకూడదని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు సేవ అందించాలన్నదే తన ధ్యేయమని ఆమె తెలిపారు.

గర్భందాల్చినప్పటినుంచి ప్రసవం అయ్యేవరకు సేవలందిస్తాం

- యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మత్ ఉనిస

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ



గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యే వరకు యూపిహెచ్‌సి సెంటర్ ద్వారా ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రతినిత్యం ఫాలో అప్ చేయడం జరుగుతుందని అర్బన్ ప్రైమర్ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మత్ ఉనిస అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలన్ని ప్రజలకు చేరే విధంగా ఆరోగ్యం బాగుండేందుకు, ప్రభుత్వ పథకాలపై గర్భిణులకు, నగర ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, ప్రతినిత్యం ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణ దిన పత్రికతో మాట్లాడారు. గర్భం దాల్చినప్పటి నుండి, డెలివరీ అయ్యేంతవరకు ప్రతినెల యూపీహెచ్సీ సెంటర్ నుండి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రతినిత్యం వారిని ఫాలోఅప్ చేయడం జరుగుతుందని, ప్రతినెల హెల్త్ చెకప్ ఉంటుందని అన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న వారికి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించి ప్రసవం సులభతరం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రెగ్నెన్సీ అయినవారికి రక్తం తక్కువగా ఉన్న వారికి పిహెచ్సి సెంటర్లో ఐరన్ ఇంజక్షన్స్ ద్వారా రక్తం గర్భిణికి అవసరమైనంత మేరలో ఉండే విధంగా ఎక్కించడం జరుగుతుందని అన్నారు. గర్భం దాల్చిన సమయం నుండి కాళ్లు ఉబ్బడం ఎనీమియా (రక్తం తగ్గడం) ప్రాబ్లం, హార్ట్ ప్రాబ్లమ్స్, డయాబెటిస్ వంటి సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. అంతకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే విధంగా సలహాలు సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వరకు ఇమ్యునైజేషన్ ఇంజక్షన్స్ పిహెచ్‌సీ ద్వారానే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యుపిహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే, కమ్యూనికేబుల్ డిసీజెస్ రాకుండా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, ఫైలేరియాసిస్ వంటి వ్యాధులు రాకుండా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలంలో మోషన్స్, వాంటింగ్స్ వంటివి అయి ఇబ్బందులు పడే అవకాశాలుంటాయని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

c m y k

సీజనల్ వ్యాధుల కట్టడికి కృషి చేస్తున్నాం

- ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు
- కామారెడ్డి ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో డా.చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు రాకుండా కట్టడి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళు తున్నామని కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు ఇది వరకే వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వెల్లడించారు. రెండు రోజుల క్రితం నుంచే గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాల్లో కాలనీల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్టు తెలిపారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని నవతెలంగాణ ప్రత్యేక సంచికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..


మాట్లాడుతున్న డా.చంద్రశేఖర్

ప్రభుత్వ అస్పత్రుల్లో మెరుగైన వైద్యం

జిల్లా వ్యాప్తంగా 20 పీహెచ్ఎస్ సెంటర్లో ఉన్నాయి. వీటితో పాటు సీహెచ్‌సీ, ఏరియా, జిల్లా ఆస్పత్రులోల మెరుగైన వైద్య సేవలు అందు తున్నాయి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు సైతం ఉచితంగా చేయిస్తున్నాము. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎనిమిది మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బాన్సువాడ ఏరియా ఆసుపత్రి, పెద్ద కొడప్‌గల్, పుల్కల్, హనుమాజీపేట్, యుపిఎస్సి కామారెడ్డి రాజీవ్ నగర్, నాగిరెడ్డిపేట్, నాగిరెడ్డిపేట్ 2, ఎర్రపహాడ్ తదితర పిఎస్ సెంటర్లలో మెడికల్ ఆఫీసర్లు లేరు వీటిలో ఇన్చార్జిలతో కొనసాగిస్తున్నాం. వాటిపై ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరంలో 456 రెగ్యూలర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. అందులో కామారెడ్డి జిల్లాలో 8 పోస్టులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అరికట్టేందుకు వైద్య శాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నాం. జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధులపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించేలా మండల స్థాయి అధికారులకు, గ్రామాలలో ఉన్న ఆశా వర్కర్లకు సైతం అవగాహన కల్పించాం. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు వివరిస్తున్నాం. ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, ద్విచక్ర, ఫోర్ వీలర్ టైర్లు లేకుండా జాగ్రత్తపడుతూ అందులో నీరు నిలువ లేకుండా, నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలకు తెలియజేస్తున్నాం. అందులో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అభివృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా తదితర వాదులు వచ్ అవకాశాలు ఉంటాయి. గ్రామాలలో మలేరియా సిబ్బంది గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి పనిచేసి దోమలు వృద్ధి చెందకుండా చూడాలని వివరిస్తున్నాం.

ప్రయివేటుపై నిఘా

పట్టణాలలో, మండల కేంద్రాలలో ఆసుపత్రి, ల్యాబ్‌లు, క్లినిక్‌లపై నిఘా పెడుతున్నాం. కొత్తగా ఏర్పాటు చేసే వారు నిబంధనలు పాటించాలి. ముందుగా విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అలాగే వాటిలో డాక్టర్ల పేర్లు కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి. వారు టెస్టులు చేసే ధర డాక్టర్ తీసుకునే రుసుము తదితర వివరాలతో బోర్డును ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక కేంద్రం నుండి పర్మిషన్ తీసుకోవాలి.

వైద్య వృత్తి సేవాభావంతో చూడాలి

అన్ని వృత్తులలోకెల్లా వైద్య వృత్తి ప్రత్యేకం. వైద్య వృత్తిని సేవాభావంతో చూడాలి. చికిత్స నిమిత్తం వచ్చే వారికి వైద్యులు భరోసా కల్పించాలి. ఆర్థిక అంశాలతో ముడిపెట్టి అవసరం లేని టెస్టులు, మందులు రాసి వైద్య వృత్తికి కళంకం తీసుకురావొద్దు. వైద్యులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ముచేయకుండా మెరుగైన సేవలు అందించి ఆపదలో ఉన్న ప్రజలకు జీవం పోయాలి.

మహిళలకు గుండె జబ్బు ముప్పు

నవతెలంగాణ-నిజామాబాద్

హార్ట్ అటాక్ ముప్పు ఎక్కువ మగవారికే ఉంటుందన్న మాట నిజమే కానీ ఈ ముప్పు మహిళలకు కూడా తక్కువేమీ లేదు. ఏటా ఎక్కువ శాతం మహిళలు గుండె జబ్బుల వల్లే అకస్మాత్తుగా చనిపోతున్నారు. బాల్యంలో పోషకాహారం తీసుకోకపోవటం, చిన్న వయస్సులోనే అనారోగ్యకరమైన అలవాట్లు, ఉంటే పెద్దయిన తరువాత గుండెకు ముప్పు తప్పదంటున్నారు వైద్యులు.

65 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు గల మహిళల్లో దాదాపు 30 శాతం కన్నా ఎక్కువ మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారు. ఇది పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తుంది. పశ్చిమ దేశాల్లో కన్నా మనదేశంలోనే గుండె జబ్బులు 10 నుంచి 15 శాతం ఎక్కువ. ఇది ఆందోళన కలిగించే విషయమే. అంతేకాదు పునరుత్పత్తి వయస్సులోనున్న మహిళలకు గుండె జబ్బుల ముప్పు ఉంది. ఇవన్నీ ఇలావుండగా భవిష్యత్తు మరింత భయంకరంగా ఉండనుందని అంటున్నారు. విశ్లేషకులు 10 నుంచి 12 శాతం మంది పట్టణ ప్రజలు 4 శాతం మంది గ్రామీణ ప్రజలు గుండె జబ్బుకు గురి కానున్నారు. గండె జబ్బుల విషయంలో అమెరికా జాతీయ సగటు కన్నా మన సంఖ్య రెట్టింపు దీని ప్రకారం లెక్క చూస్తే గుండె జబ్బులు మహిళల పాలిట యమపాశాలవుతున్నాయి. క్యాన్సర్, ట్యూబర్ క్యూలోసిస్, ఎయిడ్స్, మలేరియా వల్ల చనిపోయే మహాళలతో పోలిస్తే డయాబెటిస్ వున్న మహాళలే ఎక్కువ గుండె జబ్బుల బారిన పడుతున్నారు. పొగతాగే వారికి, హెచ్ స్థాయిలో కోలెస్ట్రాల్ వున్న వారికి, పోషకాహారం తీసుకొని వారికి హెచ్ స్థాయిలో రక్తపోటు, స్థూలకాయం, డయాబెటిస్ వున్న వారికి ఎక్కువ శాతం గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఆన్నాయి. హార్మోన్ మార్పిడి చేయించుకొన్న వారు గర్భనిరోధక మందులు వాడే మహిళలు గుండె జబ్బుల ముప్పులో ముందుంటారు. కుటుంబ చరిత్రలో అంతకు ముందు దగ్గరి వారికి గుండె జబ్బులు వచ్చివుంటే రిస్క్‌లో వున్నట్లే. కొన్ని అధ్యయనాల ప్రకారం 55 ఏళ్ల వయసు లోపలే రక్త సంబంధీకులకు గుండె జబ్బులు వచ్చిన వారికి అలాంటి కుటుంబ చరిత్ర లేని వారికన్నా 5, 10 రెట్లు ఎక్కువ రిస్క్ వుంటుంది. డయాబెటిస్ వుంటే ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షుగర్ లెవల్స్ పరిశీలించుకుంటూ ఉండాలి.

గుండె జబ్బులను అరికట్టే సులువైన మార్గాలు

ముందు జాగ్రత్త వల్ల యువతులు, మహిళలు గుండె జబ్బుల నుంచి రక్షించు కోవచ్చంటున్నారు వైద్యులు. చేపలు, పీచు పదార్థాలను ఎక్కువగా ఆహారంగా తీసుకుంటే గుండె జబ్బుల బారిన పడకుండా తప్పుకోవచ్చు. ఒత్తిడి లేని జీవనశైలి, పోషకాహారం, ఎక్కువ ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మంచిది. జంక్‌ఫుడ్ తినే అలవాటు ఉంటే తగ్గించుకోవాలి. శారీక వ్యాయామం చేయటం చాలా అవసరం. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారం ఎక్కువగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. తెల్లబ్రెడ్డు, ఫ్రెంచ్‌ఫ్రైస్ వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువ కార్బొహైడ్రేట్లు ఉంటాయి. కాల్‌ఫ్లెక్స్, షుగర్, ఫ్రెంచ్ ఫ్రైజ్‌లో గ్లైసీమిక్ ఉంటుంది. ఎవరైతే అధిక మోతాదుల్లో గ్లెజమిక్ తీసుకుంటారో వారి భుజపు సిరల్లో వాపు వస్తుంటుంది. గుండెకు కూడా దానివల్ల ప్రమాదం రావచ్చు. పొగతాగే అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి. గుండె జబ్బులకు మొదటి కారణం దూమపానం. అమెరికా హార్ట్ అసోసియేషన్ వారు దూమపానాన్ని అత్యంత ప్రవమాదకోరంగా పేర్కొన్నారు. మొత్తం మీద దూమపానం చేసేవారు 70 శాతం గుండె, రక్తనాళాల జబ్బులకు గురయ్యే అవకాశం ఉంటుంది. రోజుకు 20 అంతకన్నా ఎక్కువ తాగేవారికి ముప్పు మరింతగా పొంచి ఉంటుంది. తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాల వ్యాయామం. క్రమం తప్పకుండా చేయాలి. దాని వల్ల 60 నుంచి 70 శాతం వరకు గుండె పల్స్‌రేట్ సాధారణంగా ఉంటుంది. వేగంగా నడవటం మంచిది. జాగింగ్ చేయటం, పరిగెత్తడం లాంటివి గుండెకు మంచిది. ఉద్యోగంలో ఒత్తిడి, మానవ సంబంధాల్లో ఒత్తిడి, సామాజికంగా ఒంటరి తనం వల్ల అధిక రక్తపోటు కలుగుతుంది. కొలస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఎప్పటికప్పుడు ఒత్తిడిని తగ్గించుకునేందుకు ప్రయత్నం చేయాలి. ఒత్తిడి తగ్గించుకునేందుకు బలంగా లోనికి శ్వాస తీసుకుని నాలుగు ఐదు సెకండ్లపాటు లోపల శ్వాస నిలిపి ఉంచి నెమ్మదిగా శ్వాస వదలాలి. ఎప్పుడు ఒత్తిడిగా అనిపించినా ఈ శ్వాస పద్దతిని పాటిస్తే విశ్రాంతిగా అనిపిస్తుంది. నీవయస్సు, కుటుంబ చరిత్ర, జీవనశైలిని బట్టి క్రమం తప్పకుండా వైద్యులతో పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మీ డాక్టర్‌ను కొలస్ట్రాల్ స్థాయి పరీక్ష చేసి చూడమని అడగాలి. గుండె జబ్బులకు మూలకారణాల్లో ఒకటి రక్తపోటు కాబట్టి ఎప్పటికప్పుడు రక్తపోటు కూడా పరిక్షించుకుంటూ ఉండాలి.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



తోటి వైద్యులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు
మిత్రులకు, అధికారులకు, అనధికారులకు, నాయకులకు,
శ్రేయోభిలాషులకు.. డాక్టర్స్‌డే శుభాకాంక్షలు..

డాక్టర్. అశోక్
జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

మం॥ ఆర్మూర్. జిల్లా॥ నిజామాబాద్.

కావేరి హాస్పిటల్స్

మా నిపుణులైన వైద్య బృందం

ఎల్లప్పుడు మీకు తోడుగా ఉంటుంది. **24X7**

OPD | IPD | ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్



డా.కె.ఎల్.వెంకటేష్ — MBBS, MS FAMS, DNB, General and laparoscopic surgeon
డా.బి.గ్రీష్మిక — MBBS DNB, Obstetrics & Gynecology
డా.సతీష్ — MS Orthopaedic and Joint replacement surgeon
డా.సాయి స్వజన్ — MD General Medicine
డా.ప్రీతం — Anesthesia, Critical care Specialist
డా.అన్వేష్ కృష్ణ — MS, ENT Specialist

SBI General Insurance | Star Health Insurance | Niva Bupa Health Insurance | Chola MS Insurance | Medi Assist Healthcare | Heritage Insurance | Vidal Health Insurance | Family Health Plan Insurance (FHPL)

24 HOURS — 08462 - 223399
ద్వారకానగర్, ఖలీల్ వాడి, నిజామాబాద్

కామారెడ్డి జిల్లా ప్రజలకు, డాక్టర్లకు,
మిత్రులకు, నాయకులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు,
'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు

APPLE DIAGNOSTICS
Inspired By Quality...

ఆపిల్ డయాగ్నోస్టిక్స్

సిటి న్యూరో హాస్పిటల్ ఎదురుగా, గోదామ్ రోడ్, కామారెడ్డి
Contact: 9182321122, 8333869833, 8106108811

Dr. J. Karunakar Reddy
MBBS, DMRD (DNB)
Regd. No. 67784

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ శరత్ అడిగ ఎం
ఎం.బి.బి.ఎస్., ఎండి, (మెడిసిన్)
డిఎం, న్యూరాలజీ (NIMHANA)
TSMC/FMR/24980
న్యూరో వైద్య నిపుణులు

అందించబడు వైద్య సేవలు...

- తలనొప్పి, పార్శ్వపు నొప్పి
- మెడనొప్పి, వెన్ను నొప్పి
- నరాల బలహీనత
- తిమ్మిర్లు, వణుకు
- ఫిట్స్, మూర్ఛ, కోమా
- తల తిరగడం
- జ్ఞాపకశక్తి తగ్గటం
- పార్కిన్‌సన్
- బ్రెయిన్ ట్యూమర్
- పక్షవాతం
- కండరాల జబ్బులు
- మూతి వంకర, మాట కోల్పోవడం
- మెదడు జ్వరములు
- వెన్నుపూస సమస్యలు
- డిస్క్ సమస్యలు
- నిద్రలేమి, మానసిక ఆందోళన
- మెదడులో రక్తం గడ్డకట్టుట
- మతిమరుపు, భ్రమ
- కంటి నరముల జబ్బులు
- కంటిచూపు తగ్గటం
- షుగర్‌తో వచ్చు నరాల వ్యాధులు
- కాళ్లలో మంటలు
- బిపి సమస్యలు, నీరసం
- పిల్లల్లో వచ్చు ఫిట్స్
- పిల్లలకు మాటలు రాకపోవడం
- పిల్లల్లో సరైన ఎదుగుదల లేకపోవడం

శ్రీ శ్రీ న్యూరో హాస్పిటల్

డా॥ సంధ్యారాణి హాస్పిటల్ ఎదురుగా, డా॥ కేశవులు హాస్పిటల్ లైన్.
ఖలీల్‌వాడి, నిజామాబాద్. © 96666 81810, 99894 46645

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

APEX MULTI SPECIALITY HOSPITAL

- జనరల్ మెడిసిన్ (బి.పి., షుగర్ వ్యాధి నిపుణులు)
- జనరల్ సర్జరీ, లాపరోస్కోపిక్ సర్జరీ సేవలు
- ఆర్థోపెడిక్, ఆర్థోస్కోపిక్ సేవలు
- ట్రామా & క్రిటికల్ కేర్ (Anaesthetist)
- న్యూరో సర్జన్ (నరాల వైద్య నిపుణులు)
- పల్మనాలజిస్ట్ (ఛాతి వైద్య నిపుణులు)
- గైనకాలజిస్ట్, స్త్రీ వైద్య సేవలు



ICU | 2D-ECHO | PHARMACY | VENTILATOR | LAB | DIGITAL X-RAY

247 ఎమర్జెన్సీ & క్రిటికల్ కేర్ సెంటర్
24 గం॥ సదుపాయం కలదు

అపెక్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
ఆర్ & బి గెస్ట్ హౌజ్ ఎదురుగా, బజాజ్ ఎలక్ట్రానిక్స్ ప్రక్కన, యన్.హెచ్.7 రోడ్, కామారెడ్డి.
Cell: 8465901013, 8465901014

PRIME ASHA SUPER SPECIALITY HOSPITAL

24/7 emergency services

Happy Doctors Day

తోటి డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ప్రజలకు, అధికారులకు మరియు నాయకులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

PRIME ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

Opp: Bajaj Electronics, Perkit Road,
ARMOOR, Nizamabad.
Cell: 998 5858 108, Ph: 08463-293224

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

తోటి వైద్యులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు మిత్రులకు, అధికారులకు, అనధికారులకు,
నాయకులకు, శ్రేయోభిలాషులకు.. డాక్టర్స్‌డే శుభాకాంక్షలు..

శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్

అంబేద్కర్ చౌక్, మెదక్ రోడ్, ఎల్లారెడ్డి.

మావద్ద ప్రతి ఆదివారం OP ఉచితంగా
ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 6.00 గం॥
వరకు చూడబడును.

మా వద్ద గల సదుపాయాలు:-
ల్యాబ్, ఎక్స్- రే, ఇ.సి.జి. మేడికల్
ఆక్సిజన్, అంబులెన్స్ కలదు.

24/7 EMERGENCY SERVICE



డా॥ మణికంఠ రాజురి
MBBS
Doctor Of Medicine (philps)

సెల్ నెం. 9694102108,
9948950784, 9553866996

సి.యం. రిలీఫ్ ఫండ్ సౌకర్యం కలదు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు,
పెన్షనర్లకు (EHS) రియంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు..

కామారెడ్డి జిల్లా ప్రజలకు, వైద్యులకు,
వైద్య ఆరోగ్య సిబ్బందికి, మిత్రులకు, అధికారులకు,
ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,
శ్రేయోభిలాషులకు..
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు..

Doctors Day

మీ శ్రేయోభిలాషి.. బిచ్కుంద, జిల్లా॥ కామారెడ్డి.

పెరుగుతున్న ప్రసవాలు

కామారెడ్డి ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు.. రోగులకు అన్నీ సదుపాయాలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరుగుతోంది. రోజుకు సుమారు 15 నుంచి 20 డెలివరీలు చేస్తున్నారు వైద్యులు. అలాగే ఇతర విభాగాల్లోనూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు.

ఈ ఆసుపత్రి గతంలో ఏరియా ఆసుపత్రిగా ఉండేది. కామారెడ్డి జిల్లాగా ఏర్పడిన అనంతరం జిల్లా ఆసుపత్రిగా మార్చారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిగా ఉన్న సమయంలో 100 పడకల ఉండగా.. రోగులు ఎక్కువగా వస్తుండడంతో అదనంగా 50 పడకలతో సేవలందించారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిగా ఏర్పడిన సమయంలో ప్రస్తుతం ఉన్న ఆస్పత్రిపై మరో ఫ్లోర్‌ను నిర్మించి అదనంగా 200 బెడ్లను పెంచి ప్రస్తుతం ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు సరిపడా బెడ్లతో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల రావడంతో మరో రెండు మూడు సంవత్సరాల్లో వంద మంది ఎంబిబిఎస్ డాక్టర్లు ప్రస్తుతం స్టూడెంట్‌గా ఉన్నవారు ఇక్కడ సేవలు అందించే అవకాశముంది. ప్రస్తుతం ఆసుపత్రిలో సర్జరీ, ఆర్థోపెడిక్, ఈఎన్టి, గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, స్కిన్ తదితర విభాగాల్లో 60 మంది వరకు స్పెషలిస్టులు ఉన్నారు. జిల్లా ఆస్పత్రి ఏర్పడిన తర్వాత ప్రతిరోజు సుమారు 1000 నుంచి 1500 వరకు ఓపీ నమోదవుతోంది. ఇందులో ఇన్ పేషెంట్లు 250 నుంచి 300 వరకు ఉంటున్నారు.


కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి

పెరిగిన ప్రసవాల సంఖ్య..

గతంలో కంటే ప్రస్తుతం ప్రసవాల సంఖ్య పెరిగింది. ప్రతిరోజు 15 నుంచి 20 వరకు డెలివరీలు అవుతున్నాయి. దీంతో సుమారుగా నెలకు 400 నుంచి 450 వరకు డెలివరీలో అవుతున్నాయి. వైద్యులు ఎక్కువగా నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్నారు.

డయాలసిస్ సెంటర్లో పూర్తి సౌకర్యాలు..

డయాలసిస్ సెంటర్లో 9 బెడ్లు పూర్తి సౌకర్యాలతో కొనసాగుతోంది. పేషెంట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉస్మానియా డాక్టర్ల ఆధ్వర్యంలో ఈ డయాలసిస్ సెంటర్ కొనసాగుతుంది.


బాలింతల వార్డు

సరైన వైద్యం అందించడమే లక్ష్యం

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి కావాల్సిన సేవలను అందిస్తున్నాం. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైతం వివరిస్తున్నాం. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నమ్మకం ఏర్పడింది. రోజురోజుకు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషంట్ల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. **– ఆసుపత్రి సూపరింటెండెంట్ రామ్‌సింగ్**



నవజాత శిశువుల ఆరోగ్యంపై

ప్రత్యేక శ్రద్ధ అవసరం

- **నవజాతశిశువుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రవణ్ కుమార్ గౌడ్**

నవతెలంగాణ-కామారెడ్డి



నవజాత శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని నవజాతశిశువుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రవణ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్స్ డేను పురస్కరించుకుని నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. 'మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేదాకా ఎంత జాగ్రత్తగా ఉంటారో.. పిల్లలు పుట్టాక సంవత్సరం వయస్సు వచ్చేవరకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. గర్భందాల్సిన మహిళ పిండం అభివద్ధి జరిగే దశ నుంచే నిష్ణాతులైన వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకోవాలి. గర్భంతో ఉన్న మహిళకు బీపీ, షుగర్, థైరాయిడ్, ఇతరత్రా ఆరోగ్య సమస్యలుంటే పిండం సరిగా అభివద్ధి చెందకపోవడం.. లేక గర్భస్రావమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాంటి మహిళలు ప్రసూతి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవడం ఎంతో అవసరం. తద్వారా పిండం ఆరోగ్యంగా ఎదగడం, అవయవాల తయారీలో ఎంతో దోహదపడుతుంది. ప్రసవ సమయంలో ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు పీడియాట్రిషియన్ అందుబాటులో ఉన్న ఆసుపత్రులను ఎంచుకోవడం ఉత్తమం. అప్పుడే జన్మించిన నవజాత శిశువులు ఎన్ని నెలలకు జన్మించారు, ఎంత బరువుతో జన్మించారు, గర్భంతో ఉన్న సమయంలో తల్లికి ఏమైనా ఆరోగ్య సమస్యలున్నాయా, అనే వివరాలతో నవజాత శిశువుకు వైద్యం చేసే అవకాశం ఉంటుంది. డెలివరీ ప్రసవమయ్యే సమయంలో పిల్లల వైద్యులు లేదా నవజాత శిశు వైద్య నిపుణులు అందుబాటులో ఉండడం వలన నియోనేటల్ మోటాలిటీ రేటు (ఎన్ఎంఆర్)ను తగ్గించవచ్చు. ఎన్.ఎం.ఆర్ అనేది అతి ముఖ్యమైన జాతి ఆరోగ్య సూచిక ఎంఎంఆర్ పెరగడానికి ముఖ్యమైన కారణాలు. శిశువులు తక్కువ బరువుతో పుట్టడం, నెలలు నిండకముందే పుట్టడం, పుట్టిన వెంటనే ఏడవకపోవడం, ఇన్ఫెక్షన్, ఆయాసం లేదా రెస్పిరేటరీ డిస్ట్రెస్, ఉమ్మి మింగటం (మెకోనియం అస్పిరేషన్), ఎన్ఎంఆర్ తగ్గించడం దేశ ఆరోగ్యానికి ఎంతో అవసరం. దాని కొరకు ప్రసవ సమయంలో పిల్లల వైద్యులు, నవజాత శిశు వైద్యులను ఆస్పత్రిలో ఉంచడం అవసరం. శిశువు జన్మించిన ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే పట్టాలి, తల్లిపాలు వెచ్చగా పట్టడం, శుభ్రతను పాటించడం వలన చాలావరకు ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతి శిశువుకు సంవత్సరం వచ్చేవరకు విటమిన్ డి3 చుక్కలు తప్పనిసరిగా వాడాలి. క్రమం తప్పకుండా టీకాలను వేయించాలి. తక్కువ బరువుతో లేదా నెలలో నిండకముందే పుట్టిన శిశువులు ఆక్సిజన్‌తో చికిత్స చేయబడిన పిల్లలు తప్పనిసరిగా ఆర్‌ఓపి అనే కంటి పరీక్ష చేయించడం వలన భవిష్యత్తులో కంటి చూపు పోయే ప్రమాదాన్ని నివారించవచ్చు'నని డాక్టర్ శ్రవణ్ కుమార్ గౌడ్ తెలిపారు.

అపెక్స్‌లో నాణ్యమైన వైద్యం

- **లాప్రోస్కోపీ ద్వారా సర్జరి**
- **అత్యాధునిక పరికరాలతో సేవలు**
- **ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ వెల్లడి**

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా గల అపెక్స్ ఆస్పత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని ఆస్పత్రి వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ వెల్లడించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని నవతెలంగాణతో ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను వెల్లడించారు. 'లాప్రోస్కోపీ ద్వారా సర్జరీ, అత్యాధునిక పరికరాలతో సేవలందిస్తున్నాం. అత్యాధునిక పరికరాలతో గ్రామీణ నిరుపేదలకు అందుబాటులో మంచి వైద్యం అందించడానికే కామారెడ్డి పట్టణంలో తమ హాస్పిటల్‌ను నెలకొల్పాం. లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్లు చేస్తున్నామని, దాని ద్వారా రోగులకు ఖర్చులు ఆదావుతాయి. కుట్లు వేసే అవసరం ఉండు. కుట్లు వేసే ఆపరేషన్ చేస్తే ఆసుపత్రిలో వారం రోజులు ఉండాల్సి ఉంటుంది. కానీ లాప్రోస్కోపీ ద్వారా చేసే ఆపరేషన్‌కు కేవలం రెండు నుంచి మూడు రోజుల్లో పేషెంట్‌ను ఇంటికి పంపుతాం. దీంతో పేషెంట్‌కు ఆసుపత్రిలో ఉండే బెడ్ చార్జీలు, ఆసుపత్రి ఖర్చులు తగ్గుతాయి. కామారెడ్డి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తమ ఆసుపత్రిలో సాధ్యమైనంతవరకు పేషెంట్ ఎలాంటి కండిషన్లో ఉన్న బాగు చేస్తాం. హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా ఇక్కడే చికిత్స అందిస్తున్నాం. అత్యవసరం ఉంటే తప్ప హైదరాబాద్‌కు రిఫర్ చేయబోం. పురుగుల మందు తాగిన వారికి, పాముకాటుకు గురైన వారికి తమ హాస్పిటల్లో చికిత్స ఉంది. యాక్సిడెంట్ కేసులుకూ మా ఆస్పత్రిలో సరైన వైద్యం అందించి పేషెంట్‌ను సురక్షితంగా ఇంటికి పంపుతున్నాం. పేదవారికి ఆస్పత్రి బిల్లులో 50 శాతం రాయితీ ఇస్తున్నాం. మా ఆస్పత్రి నుంచి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగిస్తున్నాం.





అపెక్స్ ఆస్పత్రి భవనం

దంత సమస్యలను అశ్రద్ధ చేయొద్దు

- మొట్టమొదటి రూట్ కెనాల్ స్పెషలిస్టు నవీన్ బారడ్



నవతెలంగాణ - ఆర్మూర్

దంత సమస్యలపై అశ్రద్ధ చేయవద్దని పట్టణంలోని మొట్టమొదటి రూట్ కెనాల్ స్పెషలిస్టు డాక్టర్ నవీన్ బారడ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తిరుగుతున్నామన్న, ప్రాణాలతో ఉన్నామన్న, ఈ క్షణాన ఈ పేపర్ చదువుతున్నామన్న ఎవరో ఒక డాక్టర్ మనకు జన్మించడానికి సహాయం చేయడం వల్లేనని అన్నారు. మనుషుల కోసం ప్రాణాలు అర్పించిన డాక్టర్లను తలుచుకుంటూ ప్రాణం పోస్తున్న సహచర డాక్టర్లకు ఈ సందర్భంగా డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. దైనందిన జీవితంలో చిన్న పిల్లలకు సైతం దంత సమస్యలు వస్తున్నాయని, చిన్నపిల్లలకు ముఖ్యంగా చాక్లెట్లు స్వీట్స్ తినిపించడం మానుకోవాలని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పళ్ళను చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా రెండుసార్లు బ్రష్ చేయాలని, ఐదు నిమిషాల కంటే ఎక్కువగా బ్రష్ వేయవద్దని డెంటల్ కేరిస్‌పై శ్రద్ధ చూపాలని తెలిపారు. చిన్న పిల్లలకు పాల పళ్ళు ఏడున్నర, 8 సంవత్సరాల వరకు వస్తాయని తెలిపారు. పుప్పల్లు, పంటి సమస్యలు ఎంతటి క్లిష్టకరమైన తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో చేస్తామని తెలిపారు. పట్టణంలోని పెర్కిట్ రోడ్డు విజేత అపార్ట్మెంట్ పక్కన గల దత్త సాయి అడ్వాన్స్ డెంటల్ హాస్పిటల్, ఇంప్లాంట్ సెంటర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

డాక్టర్ నవీన్ బారడ్-దత్త సాయి డెంటల్ హాస్పిటల్,
రూట్ కెనాల్ ట్రీట్మెంట్-ప్రత్యేక నిపుణులు-పెర్కిట్ రోడ్డు, ఆర్మూర్

లాప్రోస్కోపితో సులభంగా ఆపరేషన్లు

- కుట్లులేకుండానే శస్త్రచికిత్స
- నొప్పి, ఇబ్బందులు ఉండవు
- డాక్టర్ కేవీ.భాస్కర్‌రెడ్డి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ల్యాప్రోస్కోపిక్ ఆపరేషన్ అనేది ఎటువంటి కుట్లు లేకుండా, రక్తం ఎక్కువగా నష్ట పోకుండా సులభమైన పద్ధతిలో ఆపరేషన్లు చేయుటకు లేపరోస్కోపిక్ పద్ధతిని నిజామాబాద్ జిల్లాలో అందిస్తున్నట్టు డాక్టర్ కె.వి. భాస్కర్ రెడ్డి తెలిపారు. సుఖీభవ ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణ తెలుగు దినపత్రికతో ఆయన మాట్లాడుతూ.. దీనికి శారీరకంగా ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా.. మరుసటి రోజున, రోజువారీ పనుల్లో ప్రతిరోజు నిర్వహించుకునేలా ప్రశాంతంగా.. రెగ్యులర్‌గా పనులు చేసుకునేందుకు సులభతరంగా ఉంటుందని అన్నారు. అందులో ముఖ్యంగా ల్యాప్రోస్కోపిక్‌లో అపెండిక్స్ ఆపరేషన్, హెర్నియా, గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ తొలగించడం, అండాశయాన్ని తొలగించడం, పిల్లలు కాకుండా స్త్రీ, పురుషుల్లో ట్యాబెక్టమి, వేసెక్టమి ఆపరేషన్లను కూడా ల్యాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా శాస్త్ర చికిత్సలు చేయవచ్చునని అన్నారు. అంతే కాకుండా పేగు క్యాన్సర్ వంటి వాటిని కూడా లేపరోస్కోపిక్ పద్ధతి ద్వారానే ఆపరేషన్ చేయవచ్చని తెలిపారు. లేపరోస్కోపి చేసుకోవడంతో ఎటువంటి నొప్పి ఉండదని ఎక్కువ రక్తం పోదని వివరించారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు కావనిఅన్నారు.




ప్రొస్టేట్ గ్రంధి పెరగడంతో యూరిన్ సమస్యలు

- యూరాలజిస్ట్ ఆండ్రాలజిస్ట్ డాక్టర్ శబరినాథ్ బుజ్జి
- ఆల్కహాల్, టీ, కాఫీ, స్మోకింగ్‌కు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

యూరిన్(మూత్రం) పూర్తిగా కంప్లీట్ కాలేదు.... ఇంకొద్దిగా వస్తుంది... దానితో మళ్లొకసారి వెళ్లాలి... ఇందాక కొద్దిగానే యూరిన్ పోశాను, యూరిన్ ఆగుతూ వస్తుంది... అనేటటువంటి సమస్యలు ఎక్కువగా మగవారిలో 'ప్రోస్టేట్ గ్రంథి' పెరగడంతో ఈ ఇబ్బందులు ఎదురవుతాయని, ఇలాంటి సమస్యలుంటూ డాక్టర్‌ని సంప్రదించవలసిందేనని యూరాలజిస్ట్ ఆండ్రాలజిస్ట్ డాక్టర్ శబరినాథ్ బుజ్జి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ తెలుగు దినపత్రికతో మాట్లాడారు. ఈ సమస్యను అధిగమించడానికి ఇలాంటి సమస్యలు ఎందుకొస్తున్నాయని తెలుసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రోస్టేట్ గ్రంథి అనేది పురుషులకు మాత్రమే ఉంటుందని, 50 సంవత్సరాలు పైబడిన వారికి ఈ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ గ్రంథి యూరిన్ నాలానికి బయట భాగంలో పెరిగితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, యూరిన్ నాలానికి అనుకొని ఉన్న గోడల వైపు ప్రోస్టేట్ గ్రంథి పెరిగితేనే ఇబ్బందులు ఎక్కువగా వస్తాయని అన్నారు. అది కొందరికి చలికాలం, వర్షాకాలం అయినను యూరిన్ పూర్తిగా పోకుండా, మిగిలినట్టుగా మధ్య మధ్యలో ఆగిపోయినట్టుగా... ఇంకొద్దిగా పోయాలి అనే విధంగా ఉంటుందని చెప్పారు. అసలు యూరిన్ నాలం చుట్టూ ఉండే ఈ ప్రోస్టేట్ గ్రంధి ఎక్కువగా పెరగటమే కాకుండా పలుమార్లు ఇన్ఫెక్షన్ వల్ల కూడా వస్తుందని అన్నారు. ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆల్కహాల్, టీ, కాఫీ, స్మోకింగ్ చేయకూడదని వివరించారు. అసలు ఈ సమస్య ఉన్న లేకపోయినా 100 ఎంఎల్ నీటిని తీసుకుంటే 60ఎంఎల్ అవుట్ పుట్ వస్తుందని, దానితో ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అంతే కాకుండా శరీరానికి ఎలక్ట్రోలైట్స్, నీటి శాతం చాలా అవసరం ఉంటుందని, అటువంటి వారు ఆల్కహాల్, టీ, కాఫీ తీసుకోవడం వల్ల శరీరం డిహైడ్రేట్ అవుతుందని తెలిపారు. దానితో పాటు ఎక్కువ ఆల్కహాల్ తీసుకున్న వారిలోను తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, మజిల్స్ పెయిన్స్ ఇటువంటి సమస్యలు రావడానికి గల కారణాలుగా ఉంటాయని చెప్పారు. శరీరం డీహైడ్రేట్ కావడమే అందుకు కారణమని అన్నారు. అది కాకుండా యూరిన్ నాలం మూసుకోవడానికి ప్రోస్టేట్ గ్రంథి పెరగడానికి కూడా ఓ కారణమని చెప్పారు. ఆల్కహాల్ ఒకంతకు అదే సమస్యలు రావాడనికి పని చేస్తుందని, అందువల్ల ఆల్కహాల్‌ని వీలైనంత తొందరగా తగ్గించాలని అన్నారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండేందుకు మజ్జిగా, నిమ్మరసం, ఎలక్ట్రోలైట్స్ వంటి పదార్థాలను తీసుకోవడం వల్ల లిక్విడ్స్ తాగడం వల్ల సరైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయని అన్నారు. కొన్ని సందర్భాల్లో యూరిన్ నాలం మూసుకుపోయిన, ఏ సందర్భంలోనైన వీలైనంత తొందరగా డాక్టర్ని సంప్రదించి ప్రోస్టేట్ గ్రంథి ఏ విధంగా పనిచేస్తుందో తెలుసుకొని, దాని ద్వారా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో డాక్టర్‌ని సంప్రదించాలని అన్నారు. యూరిన్ నాలంలో స్టోన్స్ (రాళు) అయ్యే అవకాశాలుంటాయని, అప్పుడు దానిని ఎండోస్కోపీ ఆపరేషన్ ద్వారా ఆ స్టోన్స్‌ని పగలగొట్టి యూరిన్ సరఫరా అయ్యేందుకు వీలవుతుందని తెలిపారు.



ఇన్‌ఫెక్షన్స్‌తో మెదడువాపు వ్యాధి



- నరాల వైద్య నిపుణులు డాక్టర్ సాయి శ్రీపాదరావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వైరల్ (మెనింజిటీస్ ఎన్సెఫాలిటిస్) ఇన్‌ఫెక్షన్స్‌తో మెదడు వాపు వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని నరాల వైద్య నిపుణులు డాక్టర్ సాయి శ్రీపాదరావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణ తెలుగు దినపత్రికతో మాట్లాడారు. రానున్న వర్షాకాలంలో ఇన్‌ఫెక్షన్స్ వల్ల వైరల్ ఫీవర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని, వైరల్ ఫీవర్ తో తలనొప్పి, ఫిట్స్, ఆల్టర్ మెంటర్, వచ్చి అజాగ్రత్త పడడంతో కోమాలోకి వెళ్లడం వంటివి జరగడంతో చాలా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. ఈ వైరల్ ఫీవర్ అర్పిస్ జపానీ ఇన్ సైఫలిట్స్ అనే బ్యాక్టీరియాతో వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్షాకాలంలో మలేరియా, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్స్ తో మెదడువాపు సంభవించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యాధి వచ్చింది అని గుర్తించుటకు తలనొప్పి, జ్వరం రాగానే డాక్టర్‌ని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. తొందరగా గుర్తించడంతో సరైన సమయానికి చికిత్స పొందడంతో ఫిట్స్ రాకుండా కోమాలోకి వెల్లకుండా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా వాతావరణం చల్లగా ఉండటంతో దోమలు, ఈగలు ఎక్కువ ఎక్కడపడితే అక్కడ వాలి క్రిమి కీటకాలను ఇంటిలోకి తీసుకువచ్చే ఆహార పదార్థాల పైన వాలడంతో వాటిని పూజించడం వంటివి చేయకూడదని, ఆహారాన్ని నీటిని ఇమ్యూనిటీని ఇచ్చే ఆహార పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని, వేడివేడి ఆహార పదార్థాలు తినడంతోని వైరస్ లను దరి చేరనివ్వకుండా ఉంటుందని, రోకనిరోధక శక్తితోనే ఎటువంటి రోగాలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు.

జీజీహెచ్ జనరల్ సర్జరీ విభాగంలో అరుదైన వైద్య సేవలు

- జీజీహెచ్ జనరల్ సర్జరీ హెచ్ఓడి డా.సునీల్ కుమార్

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రిలో గతంలో ఎన్నడు లేని విధంగా జనరల్ సర్జరీ విభాగంలో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ సేవలందుతున్నాయని జీజీహెచ్ జనరల్ సర్జరీ హెచ్ వోడి డాక్టర్.సునీల్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిని పేదలకు ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా అత్యాధునీక సామాగ్రితో ప్రత్యేకమైన కేసులకు వైద్య సేవలందించినట్లు తెలిపారు. ప్రపంచంలోనే 18 పారా థైరాయిడ్, క్యాన్సర్ కేసులకు వైద్య సేవలందితే అందులో ఒకటి నిజామాబాద్ జీజీహెచ్ లో తానే స్వయంగా చేసినట్లు తెలిపారు. ట్రామాటిక్, డైప్రాగామెట్రిక్ హర్నియా, థైరాయిడ్ క్యాన్సర్, ఇంటెస్సినల్ క్యాన్సర్, లీవర్ ఇన్ జ్యూరీస్, పిరియాట్రిక్ కేసులు, కంతులకు, ఇటీవల ఓ మహిళకు చంక లో రెండు పక్కల గడ్డలు ల్యాప్రోస్కోపి సర్జరీలు చేసినట్లు తెలిపారు.

మహిళకు అరుదైన సర్జరీ



నిజామాబాద్ జిల్లా బోదన్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు గత నెలలో సర్జరి డిపార్ట్మెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నిజామాబాద్‌కు సంకలో రెండు పక్కల గడ్డలు ఉన్నాయని ఒక పేషెంట్ వచ్చారు. వాటి నుండి పాలు వస్తున్నాయని, ఈ ఇబ్బంది తనకి 4 సంవత్సరాలు గా ఉందని, ఆమెకు ఐదుగురు పిల్లలున్నట్లు తెలిపారు. గడ్డలను పరీక్షించిన తర్వాత అవి రొమ్ము గడ్డలు అని నిర్ధారించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన కండీషన్ అని, వీటిని జనరల్ సర్జరీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ డాక్టర్ సునీల్ కుమార్ పరిశీలించి రెండు చంకల్లో ఉన్న రొమ్ము గడ్డలను తొలగించడం జరిగింది. ఇలాంటి శస్త్రచికిత్స నిజామాబాద్ ఆసుపత్రిలో ఇదే మొదటి సారి జరగడం విశేషం. ఇలాంటి గడ్డలు పది లక్షల మందిలో ఒకరికి అయ్యే అవకాశం ఉందన్నారు. సర్జరీ విజయవంతం కావడంతో పేషెంట్ బాగా కోలుకుంటున్నారన్నారు. పేషెంట్ బంధువులు డాక్టర్ సునీల్ కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, అనస్థీషియా డాక్టర్ కిరణ్ మాదల, డాక్టర్ రవి నాగప్రసాద్, ఇతర డాక్టర్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.


సర్జరీ చేసి తొలగించిన గడ్డ

పరిసరాలల పరిశుభ్రతతో..

సీజనల్ వ్యాధులు దూరం

- డెంగ్యూ కేసులు నివారిస్తున్నాం
- పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం
- ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలపై ఎప్పటికప్పుడు చర్యలు
- నిజామాబాద్ డీఎంఅండ్‌హెచ్‌వో డా.తుకారం రాథోడ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సగం రోగాలు దరి చేరవనినిజామాబాద్ డీఎంఅండ్‌హెచ్‌వో డా.తుకారం రాథోడ్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. డెంగ్యూ కేసుల కట్టడికి రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా కేసు నమోదు అయితే వెంటనే పరిసర ప్రాంతాల్లో టెస్టులు నిర్వహించి కట్టడి చేస్తున్నట్టు తెలిపారు. ఫ్రై డే డ్రై డే పాటిస్తే డెంగ్యూ కేసులు నివారించవచ్చని తెలిపారు. ప్రయివేటు ఆస్పత్రుల ఆగడాలపై ఫిర్యాదులు అందినవెంటనే విచారణ చేపట్టి కలెక్టర్ ఆదేశాను సారం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే..

డెంగ్యూ కేసులు పెరగకుండా చర్యలు

డెంగ్యూ కేసులు పెరగకుండా ఉండేందుకు ముందస్తుగా (రాపిడ్ రెస్పొసెస్ టీం) ఆర్ఆర్ టి ఏర్పాటు చేశాం. ఆ టీంలో ఒక మెడికల్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్‌తో కలిపి ఒక టీం ఏర్పాటు చేశాం. ఆ టీం ఆ ప్రాంతంలో వచ్చిన డెంగ్యూ కేసు ఆధారంగా ఆ ఇంటి చుట్టూ ఉన్న 100 ఇండ్లను ఆశ వర్కర్లతో సర్వే చేయిస్తూ ఆ ప్రాంతంలో ఉన్న వారందరికీ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం. దీంట్లో భాగంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో టైర్లలో కొబ్బరి చిప్పలలో నీటి కుండీలలో ఎక్కడ నీరు నిల్వ ఉంచకుండా ఆ నీటిని ప్రతి శుక్రవారం శుభ్రం చేసే విధంగా అవగాహన కల్పిస్తున్నాం. దోమలు గుడ్లు పెట్టిన వారం రోజుల్లో లార్వా దశ నుండి దోమలుగా మారే అవకాశం ఉంటుంది. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా లార్వాను ధ్వంసం చేసే అవకాశం ఉంటుంది.

డెంగ్యూ లక్షణాలు

డెంగ్యూ సోకినవారలో శరీరంపై మచ్చలు, మలమూత్రాలలో రక్తము, కళ్ళు ఎర్రగా మారుతాయి. దగ్గితే తెమడలో రక్తం రావడం వంటివి జరిగిన సమయంలో తొందరగానే ఆసుపత్రిలో అడ్మిట్ అయి వైద్య చికిత్స పొందాలి. డెంగ్యూ లక్షణాలు ఉన్నవారికి రక్త పరీక్షలకు నిమిత్తం టీ హబ్ కు పంపిస్తాము. అందులోనూ డెంగ్యూ లక్షణాలపై అనుమానం ఎక్కువగా ఉన్న యెడల ప్రభుత్వం ద్వారానే "యెలిజా" టెస్ట్ నిర్వహిస్తాం. ఆ యెలిజా టెస్టులో 10 నిమిషాలలో దానికి సంబంధించిన రిపోర్టులు అందుతాయి.

డెంగ్యూ నిర్ధారణ ఆయిన వారికి దానికి సంబంధించిన మందులను పారాసెటమాల్, ఓఆర్ఎస్ అందిస్తూ దానితోపాటు డెంగ్యూ సోకిన వారు రెస్ట్ తీసుకోవడం చాలా ముఖ్యం. వైద్యుల సలహాలు, సూచనలు మేరకు మాత్రమే మందులు వాడాలి. డెంగ్యూ తగ్గని ఎడల వైద్యుల సలహాలు, సూచనల మేరకే ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోవాలి. ముందస్తుగా తెలుసుకొని జాగ్రత్త పడుతూ వైద్యం పొందితే ఎటువంటి ఇబ్బందులు ఏర్పడవు. ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స పొందాలి.


మాట్లాడుతున్న డా.తుకారం రాథోడ్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. వీటిని నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. శ్వాస, దగ్గు, జ్వరం వస్తే ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వెళ్లి దానికి సంబంధించిన రక్త పరీక్షలు చేయించుకొని, రక్త పరీక్షలలో వచ్చిన ఫలితాల ఆధారంగా మందులు తీసుకుని, మందులు వాడాలి. అంతేకాకుండా శ్వాస కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, ఇంటిలో ఉన్న సమయంలోను మాస్క్ వాడడం చాలా మంచిది.

టీబీ నివారణలో తెమడ పరీక్షలు కీలకం

వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లాను టీబీ రహితంగా మార్చాము. టీబీ రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలను ఆశ వర్కర్లు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు 60 శాతం జనాభాలో టీబీ ని తగ్గించటం జరిగింది. మిగతా 40 శాతం జనాభాలో అది ఇంకా దాగి ఉందని, దానిని తొలగించడానికి ప్రభుత్వ సలహాల సూచనల మేరకు ముందుకు కొనసాగుతాం. ప్రతినెల రెండవ వారం తెమడ పరీక్షలను నిర్వహిస్తున్నాం. జ్వరం రావడం, రాత్రిలో జ్వరం, ఆకలి తగ్గిన 15 రోజుల నుంచి దగ్గు తగ్గని ఎడల, వీరు తెమడ పరీక్షను చేసుకోవడం అవసరమని అన్నారు. ఒకవేళ వారిలో టీబీ నిర్ధారణ అయినను వారికి ప్రభుత్వమే ఉచిత మందులను అందిస్తున్నాం. ఆ మందులలో 6 నెలలు, 9 నెలలు, రెండు సంవత్సరాల వరకు దాని కోర్స్ ఉంటుందని, అందుకు సంబంధించిన వైద్యం పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. కుటుంబ సభ్యులలో కూడా ఇతరులకు సోకకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా వారికి వైద్యం అందిస్తున్నాం.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యం పెంచుతున్నాం

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కృషి చేస్తున్నాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 44 శాతం వరకు నార్మల్ డెలివరీలు (సుఖ ప్రసావాలు) జరుగుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కువ మొత్తంలో 99 శాతం వరకు సిజేరియన్ ద్వారానే (ఆపరేషన్ల ద్వారానే) డెలివరీలు జరుగుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యులకు గర్భిణీలకు సరైన ఓపిక లేకపోవడం, అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిలో ఎక్కువ మొత్తంలో గర్భిణులు రావడమే అందుకు కారణం. అందు వలన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ఎక్కువ మొత్తంలో నార్మల్ డెలివరీలు అయ్యే అవకాశాలు ఉంటాయి. దానితో పుట్టబోయే బిడ్డకు తల్లికి ఎటువంటి ఇబ్బందులు ఏర్పడ కుండా ఉంటాయి. ఈ అంశాల పైన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గర్భిణీలకు ఎప్పటిక ప్పుడు అవగాహన కల్పిస్తూ వివరిస్తున్నాం. ఈ అంశాల పైన డాక్టర్లకు ఏఎన్ఎం లకు పలుమార్లు సూచనలు ఇస్తున్నాం.

ప్రయివేటు ఆస్పత్రులపై ఫిర్యాదుపై చర్యలు

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటాం. ఇటీవల కీర్తి సాయి, మెడికవర్ ఆసుపత్రిలోనూ, అయ్యప్ప స్కానింగ్ సెంటర్, షహీన్ ఆసుపత్రి పైన చర్యలు తీసుకున్నాం. ప్రతి ఆసుపత్రిలో విచారణ చేపట్టిన తర్వాత విచారణ కమిటీ ఇచ్చిన సమాచారాన్ని పూర్తిగా కలెక్టర్ చేరవేస్తున్నాం. తదనంతరం కలెక్టర్ ఆదేశానుసారంగానే చర్యలు చేపడుతున్నాం. కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టర్ చెప్పిన అంశాలనే పరిగణలోకి తీసుకొని వారికి నోటీసులు ఇస్తున్నాం. నోటీసు ఇచ్చినా మార్పు రాకపోతే చాలా సీరియస్ గా ఉంటుందని, ఈ విషయం పైన కమిషనర్ రేట్ అధికారులు ఖచ్చితంగా కట్టడి చేయాలని, ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సమస్యలు మళ్లీ రిపీట్ కాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు.

ఎడపల్లి ప్రభుత్వాస్పత్రి సేవలు భేష్

- రోగుల పట్ల వైద్యుల ప్రత్యేక శ్రద్ధ
- కాయకల్ప అవార్డుకు పొందిన ఆస్పత్రి
- వచ్చిన నిధులతో మౌళిక వసతుల కల్పన

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రభుత్వ వైద్య సిబ్బంది సేవలు భేష్ అని చెప్పవచ్చు. ఆస్పత్రిలో రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల వైద్య సిబ్బంది తమవంతు సేవలను అందిస్తున్నారు. సకాలంలో మందులు పంపిణీ చేస్తున్నారు. వైద్య ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలకుగానూ ఎడపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కాయకల్ప అవార్డుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా వచ్చిన నిధులతో ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రి సలహా సంఘం కమిటీ అధ్యక్షుడుతో పాటు పాలకవర్గం తీర్మానం ప్రకారం అన్ని రకాల మౌలిక సౌకర్యాలను కల్పించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో ఎడపల్లిలో కుక్కల బెడద వలన స్థానిక గ్రామస్తులు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడితే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య చికిత్సలను అందించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ఫిర్దోస్ బేగం అక్కడి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్న నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలకు, స్థానికులకు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సలహాలు, సూచనలను అందజేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలను అందించడం పట్ల ఎడపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


చికిత్స నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్స్ సుమలత

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి
- వైద్యాధికారి డాక్టర్ హిమబిందు

నవతెలంగాణ-లింగంపేట్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లింగంపేట్ మండల వైద్యాధికారి హిమబిందు ప్రజలకు సూచించారు. సోమవారం డాక్టర్స్ డేను పురస్కరించుకుని నవతెలంగాణతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. 'వర్షాలు కురవడంత గ్రామీణ మారుమూల ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం. నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు వ్యాపించి దోమల కారణంగా రోగాలు వస్తాయి. దోమకాటు నుంచి తప్పించుకోవాలంటే అప్రమత్తంగా ఉండాలి. పారిశుధ్య సిబ్బందితోపాటు అందరూ తమవంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి. అప్పుడే వ్యాధులు దరిచేరబోవు' అని తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందజేస్తున్నాం..

'లింగంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆయా గ్రామాలలో 41 గ్రామ పంచాయతీల పరిధిలో మండల ప్రజలకు మెరుగైన వైద్య అందిస్తున్నాం. మండలంలో 50వేల మందికి వైద్య ఆరోగ్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 11 ఆరోగ్య ఉప కేంద్రాలున్నాయి. వీటిలో 7 పల్లె దవఖానాలుగా మార్చాం. పల్లె ప్రజలకు దగ్గరుండి వైద్య సేవ అందించి రోగులకు భరోసానిస్తున్నాం. ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఇద్దరు మహిళలు సేవలు అందించడానికి అందుబాటులో ఉంటారు. వెయ్యి జనాభాకు ఒక్క ఆశావర్కర్‌ను నియమించాం. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంతాలకు వైద్య సేవల కోసం వెళ్లకుండా అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నాం. 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తున్నాం. ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఉపకేంద్రాల ద్వారా వైద్య సేవలు అందించడం.. ప్రజలను రోగాల బారిన పడకుండా అప్రమత్తం చేస్తున్నాం. ప్రతి సోమవారం అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ల్యాబ్ టెస్టులు చేసి ఐరన్ మాత్రలను అందిస్తున్నాం. మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమంలో స్త్రీలకు వచ్చే క్యాన్సర్ లాంటి వ్యాధులను గుర్తించే అవసరమైన సేవలను అందిస్తున్నాం. వారికి అవగాహన కల్పిస్తున్నాం. బుధవారం, శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్లె దావఖానలో ఆరోగ్య ఉప కేంద్రాల్లో పుట్టిన బిడ్డ నుంచి 18 నెల వరకు వ్యాక్సిన్ అందజేసి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే వ్యాధులు రాకుండా కాపాడుతున్నాం. గురువారం అమ్మ కోసం కార్యక్రమంలో బాలింతలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నాం. శుక్రవారం వివిధ గ్రామాల్లో ఉండే ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపించేస్తున్నాం. లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో 1624 మందికి బీపీ, 698 మందికి షుగర్ వ్యాధిని గుర్తించాం. రెగ్యులర్‌గా వాళ్ళకి సరైన సమయంలో మందులను అందిస్తున్నాం.' అని ఆమె నవతెలంగాణతో తెలిపారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

- దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర

నవతెలంగాణ-ఎల్లారెడ్డి



రోగులకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గల దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఎల్లారెడ్డి పరిసర ప్రాంత ప్రజలకు అతి తక్కువ రుసుముతో నాణ్యమైన సేవలను అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని, ప్రతి సోమవారం ఫీజు తీసుకోకుండా రోగులను పరీక్షించి అవసరమైన మందులు ఇస్తున్నామని తెలిపారు. ఎల్లారెడ్డి మండల పరిధిలో వారానికి ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామని, ఇటీవల ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల, భిక్కనూరు, తిమ్మారెడ్డి, వెళ్ళుట్ల తదితర గ్రామాలలో నిర్వహించిన ఉచిత వైద్యం శిబిరానికి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా హైదరాబాద్ లోని ప్రముఖ అవిర హాస్పటల్ వైద్యుల సమక్షంలో ప్రతి నెల 2వ శనివారం ఎల్లారెడ్డి దేవి హాస్పిటల్‌లో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహించి పిల్లలు లేని దంపతులకు ఉచిత పరీక్షలు చేసి దంపతులకు సంతానం కలిగేందుకు విజయం సాధించడానికి మార్గ నిర్దేశం చేసి సంతాన భాగ్యం కలగడానికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. షుగర్, బీపీ, వివిధ రకాల జ్వరాలు, థైరాయిడ్, టీబి, దగ్గు దమ్ము, ఆస్తమా, మొదలైన వ్యాధులకు చికిత్స అందిస్తూ అత్యాధునిక పరికరాలతో ఈసీజీ, డిజిటల్ ఎక్సరే, రక్త పరీక్షలు తక్కువ ధరలకే చేస్తున్నామని, అతి త్వరలో ఎల్లారెడ్డి దేవి హాస్పిటల్లో గైనకాలజిస్ట్ డాక్టర్ అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు.

వైద్యుడిగా సేవ చేయడం ఎంతో తృప్తినిస్తోంది

- శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మణికంఠ రాజూరి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వైద్యుడిగా ప్రజలకు తన వంతు సేవ చేయడంలోనే ఎంతో తృప్తి ఉందని వైద్యుడిగా సేవలందించడమే మహా భాగ్యంగా భావిస్తున్నానని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గరలో ఉన్న శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మణికంఠ రాజూరి అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజలు రోగాల బారిన పడినప్పుడు వైద్యులను ఆశ్రయిస్తారని, వైద్యులను దైవ సమానులుగా భావిస్తారని వారి రోగాలను నయం చేయడానికి కృషి చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని వైద్యుడిగా అలాంటి సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్‌లో ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా ఓపి సేవలను అందిస్తున్నామని, ముఖ్యంగా అనారోగ్యం పాలైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఎల్లారెడ్డి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ రుసుముతో అందిస్తున్నామని, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలకు, దీర్ఘకాలిక రోగాలైన కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి లకు, షుగర్, బిపి, థైరాయిడ్, దగ్గు మొదలైన వ్యాధులకు చికిత్స అందించి అవసరమైన పరీక్షలను అత్యాధునిక పరికరాలతో 24 గంటలు ఈసీజీ, డిజిటల్ ఎక్స్రే, రక్త పరీక్షలు చేసే సదుపాయం ఉందని పేర్కొన్నారు. రోగులకు సేవలు చేయడంలో ఎంతో తృప్తి కలుగుతుందన్నారు.



గురువుతోనే వైద్యరంగంలోకి వచ్చా

- డాక్టర్ రషీద్

నవతెలంగాణ-లింగంపేట్



గురువు సహకారంతోనే తాను వైద్యరంగంలోకి వచ్చినట్టు డాక్టర్ రషీద్ అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. 'చదువుపై ఆసక్తితో ఇంటర్‌లో బైపిసి చదివాను. ఉన్నత విద్య చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఇంటర్లోనే చదువును మానేశాను. ప్రత్యామ్నాయంగా ఏదో ఒక పని చేయాలని ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడాలనే ఉద్దేశంతో లింగంపేట్ మండల కేంద్రంలోని డాక్టర్ భీమ్రాజ్ వద్ద వైద్య పరీక్షలు 10 సంవత్సరాల పాటు నేర్చుకున్నాను. ఆయన నేర్పిన సూచనలతో నేడు ముందుకు వెళుతున్నాను. మరోవైపు ఉన్నత సదువుపై ఆసక్తి ఉన్న ఆర్థిక ఇబ్బంది ఉండడంతో ఒకవైపు వైద్య నేర్చుకుంటూ మరోవైపు బీఏ పూర్తి చేశాను. మిత్రులు, కుటుంబ సభ్యులు డాక్టర్ భీమ్రాజ్ సహకారంతో మండల కేంద్రంలో ప్రాథమిక చికిత్స ఆలయం ఏర్పాటు చేశాను. అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించి అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందుతున్నాను. వైద్యం నేర్పించిన గురువుల ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్తాను' అని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

వాడీవేడిగా పెర్కిట్ సింగిల్ విండో మహాజనసభ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధి పెర్కిట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక మహాజన సభ ఆదివారం వాడీవేడిగా కొనసాగింది. ప్రత్యేక అధికారి శ్రీరామ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతు భరోసా పై సలహాలు సూచనలు అనే అంశంపై చర్చించామని తెలిపారు. యూరియా విషయంపై పలువురు సొసైటీ చైర్మన్ పాలకవర్గాన్ని ప్రశ్నించడంతో కొద్దిపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు.


పాలకవర్గాన్ని ప్రశ్నిస్తున్న సభ్యులు

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల ప్రకారం జంగమాయిపల్లి గ్రామానికి చెందిన పూజారి హనుమయ్య అనే రైతు ఆదివారం జంగంపల్లి గ్రామ శివారులో గల తన పొలంలో నాటు వేయడానికి వెళ్ళాడు. పొలానికి సరిపడా నీళ్ళ నిండడంతో మధ్యాహ్నం సమయంలో బోరు మోటర్ బందు చేయడానికి స్టార్టర్ వద్దకు వెళ్లి స్విచ్ ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడే కిందపడి మృతిచెందాడు. అతని కుడి చేతి 3 వేళ్లకు కరెంటు తగలడం వల్ల కమిలి గాయాలయ్యాయి. మృతుడి భార్య పూజారి లచ్చవ్వ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

శీనన్న అమర్ రహే


గౌరవ సూచకంగా గాల్లోకి పోలీసుల కాల్పులు

- జన నేతకు ఘన నివాళి
- జనసంద్రంగా మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ అంతిమయాత్ర
- నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- పర్యవేక్షించిన కలెక్టర్, డీఐజీ, సీపీ
- శ్రద్ధాంజలి ఘటించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంతో జన హృదయ నేతగా పేరొందిన మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ కు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో డీ.శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాస గృహం నుండి బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వరకు అశేష జనవాహిని అంతిమ యాత్రలో పాల్గొని డీఎస్ కు అశ్రు నివాళులర్పించారు.

హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ నుండి కాన్వాయ్‌లో రోడ్డు మార్గం గుండా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ నీతూ కిరణ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు డీ.శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.


డి శ్రీనివాస్ అంతిమయాత్రకు హాజరైన ప్రజలు, అభిమానులు, నాయకులు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఐజీ సుధీర్ బాబు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఇతర ఉన్నతాధికారులు అంత్యక్రియల్లో పాల్గొని డీఎస్ పార్థీవదేహం పై పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. డీఎస్ కుటుంబ సభ్యులైన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, మాజీ మేయర్ డీ.సంజయ్ తదితరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతి నిధులు పరామర్శించి సంతాపం తెలియజేశారు.

కాగా, డీ.శ్రీనివాస్ అంతిమ యాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొనడంతో రహదారి జనసంద్రంగా మారింది. డీ.శ్రీనివాస్ అమర్ హై... శీనన్న అమర్ హై నినాదాలు హోరెత్తాయి. వేలాదిమంది అంతిమ యాత్రలో పాల్గొని జన హృదయ నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వద్ద డీ.శ్రీనివాస్ మృతదేహానికి అధికార లాంఛనాలతో నివాళులర్పించారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేల సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.


డీఎస్‌కు నివాళి అర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

డీఎస్‌ను ఎల్లవేళలా గుర్తుంచుకునేలా చర్యలు : సీఎం రేవంత్ రెడ్డి

మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మరణం తీరని లోటు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీఎస్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన డీ.శ్రీనివాస్ ఉమ్మడి రాష్ట్రంలో కీలక నేతగా కొనసాగారని గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి డీఎస్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులోనూ డీ.శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారని, ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వపరంగా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించినట్టు తెలిపారు. డీఎస్ గౌరవం ఇనుమడించేలా, ఆయనను ప్రజలు, అభిమానులు ఎల్లవేళలా గుర్తుంచుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సచివాలయానికి పిలిపించుకుని, వారితో చర్చించిన మీదట డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డీఎస్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని అన్నారు.


విషన్న వదనంలో డీఎస్ కుటుంబీకులు


నివాళి అర్పిస్తున్న కలెక్టర్, సీపీ, తదితర అధికారులు పోలీసులు


డిఎస్ పార్థీవదేహం వద్ద విలపిస్తున్న కొడుకు ఎంపీ అరవింద్..


చివరి క్రతువు నిర్వహిస్తున్న పెద్దకొడుకు సంజయ్






డీఎస్ చితి వద్ద ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, షబ్బీర్, వీహెచ్, ఎంపీ ఈటల, సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి








డీఎస్ పార్థీవదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, మాజీ విప్ అనిల్, తాహెర్, యెండల లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి మండవ, మున్సిపల్ మేయర్ దండు నీతు కిరణ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మానాల

అడవి పందుల పట్టివేత

- అక్రమంగా తరలిస్తుండగా మాటు వేసి పట్టుకున్న అటవీశాఖ అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అటవీ జంతువులను గుట్టుగా అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులను అటవీశాఖ అధికారులు మాటు వేసి పట్టుకున్నారు. ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద రేంజ్ అధికారి రవి మోహన్ బట్ ఆధ్వర్యంలో ఆదివారం ఫారెస్ట్ సిబ్బంది పట్టుకున్నారు. ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా భైంసా పట్టణ శివారు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంకు ఒక బొలెరో వాహనంలో 18 అడవి పందులను అక్రమంగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అటవీశాఖ అధికారులకు అందింది. దీంతో రేంజ్ అధికారి రవి మోహన్ బట్ అధ్వర్యంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారి అతిక్ అహ్మద్ బీట్ అధికారులతో కలిసి టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుం డగా బొలెరో వాహనంలో తరలిస్తున్న 18 అడవి పందులను పట్టుకుని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు.


ఫారెస్టు అధికారులు పట్టుకున్న వాహనం

ఏలురు జిల్లా జంగారెడ్డిగూడెం కు చెందిన ఎస్ లక్ష్మణ్ రావు, బి రామస్వామిని అదుపులోకి తిసుకుని వారిద్దరి పై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 50, 50, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 సెక్షన్ ప్రకారం ముడేళ్ళ వరకు జైలు శిక్షా ఉంటుందని రేంజ్ అధికారి రవి మోహన్ బట్ వివరించారు. ఈ తనిఖీలో బిట్ అదికారులు పవన్ కుమార్, రాకేష్, రంజిత్, ఖాదిర్ తోపాటు స్ట్రయికింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





అనధికార క్రమబద్ధీకరణ సరైంది కాదు : టీపీటీఎఫ్

నవతెలంగాణ-కామారెడ్డి

ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మూతబడ నీయమని, మూసేసిన వాటిని కూడా తెరిపిస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు భిన్నంగా రాష్ట్ర విద్యా శాఖాధికారులు వ్యవరిస్తున్నారనీ, టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్జీటీ బదిలీల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో చాలా పాఠశాలల్లో ఖాళీలు చూపించడం లేదనీ, దీనికంటే ముందు జరిపిన పదోన్నతుల్లో కూడా విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో పోస్టులను నింపలేదన్నారు. ఈ విధంగా ప్రభుత్వం దొంగచాటుగా రేషనలైజేషన్ కు పాల్పడుతుంది. ముఖ్యమంత్రి మాటలు ప్రచారానికి, ప్రకటనల వరకే పరిమితం తప్ప ఆచరణలో అమలు కావడం లేదని అర్థమవుతుందన్నారు.

నేడు చలో రాజ్‌భవన్ ముట్టడి

- విజయవంతం చేయాలి
- ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నీట్‌ను, ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు చలో రాజ్ భవన్ ముట్టడికి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్ఆర్ భవన్ కోటగల్లి ఆఫీసులో ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఏఐపిఎస్‌యు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏఐపీఎస్‌యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిజామాబాద్ జిల్లా నుంచి సోమవారం నిర్వహించే రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నీట్ విద్యార్థులు, తల్లితండ్రులు, మేధావి వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నీట్‌పై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఆందోళనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.అశుర్, జిల్లా నాయకులు మహిపాల్, అనిల్, నిఖిల్, గంగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆది శ్రీనివాస్ పటేల్

నవతెలంగాణ-ఆర్మూర్

నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు ఆది శ్రీనివాస్ పటేల్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కాలంలో పిల్లలను బయటకి ఎక్కువగా తీసుకుపోవడం మంచిది కాదని అన్నారు. జలుబు, దగ్గు, జ్వరం ఉంటే వెంటనే పిల్లల వైద్యులను సంప్రదించాలని తెలిపారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండల కేంద్రంలోని గ్రామ దేవతలకు గోదావరి జలాలతో ఆదివారం జలాభిషేకం నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సర్వసమాజ్ కమిటీ సభ్యులు పోచంపాడ్ గోదావరి జలాలు తీసుకువస్తారు. డప్పులతో ఊరేగింపుగా గ్రామదేవతల వద్దకు వెళ్లి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్వ సమాజ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో పాడి పశువులు బాగుండాలని, ప్రజల ఆరోగ్యాలు బాగుండాలని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముప్కాల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కొమ్ముల నర్సయ్య

నవతెలంగాణ-ముప్కాల్



ముప్కాల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కొమ్ముల నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీగా జక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా గడ్డం సురేష్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముప్కాల్ లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు క్లబ్ సభ్యులు, ప్రతినిధులు, తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బిసి ఎన్ఆర్ఐల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్నారై అబుదాబి జక్రాన్‌పల్లి మండలం అధ్యక్షునిగా దుమ్మల శ్రీనివాస్‌ను నియమించినట్టు ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి, ఉపాధ్యక్షులు గురాయి రాజేందర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఎన్ఆర్ఐ లకు ఎటువంటి సమస్యలు వచ్చిన వారికి అండగా ఉంటాను అని ,ఎల్లవేళలా బిసి సంక్షేమ సంఘం కోసం పాటు పడతానని ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-బాల్కొండ

ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు బోనాలు ఎత్తుకొని పురవీధులగుండా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-ఆర్మూర్



మృతి చెందిన బండ రవి

పట్టణంలోని జిరాయితినగర్ కాలనీకి చెందిన ఒకరు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జిరాయిత్‌నగర్ కాలనీకి చెందిన బండ రవి(37) శనివారం రాత్రి ఇదే కాలనీలో బంధుమిత్రులతో కలిసి మద్యం సేవించినాడు. ఈయన భార్య లావణ్య ఫోన్ చేసి ఇంటికి రావాలని చెప్పగా.. ఇక్కడ గొడవ అవుతుంది తర్వాత వస్తానని చెప్పాడు. అవసరం లేదు.. నేను తొందరగానే వస్తానని చెప్పాడు. ఆ తర్వాత ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. పిల్లలు ఏడుస్తున్నారని వారితో నిద్రపోయింది. ఆదివారం ఉదయం కాలనీవాసులు తన భర్త అక్కడ పడి ఉన్నాడని తెలుపడంతో ఘటనా స్థలానికి వెళ్లగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకొని పరిశీలించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. తన భర్త మతి పై అనుమానాలు ఉన్నట్లు భార్య లావణ్య తెలిపింది. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విడిసి చైర్మన్‌గా జితేందర్

- నూతన కార్యవర్గం ఎన్నిక
- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్త..



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా జితేందర్, వైస్ చైర్మన్‌గా ఇట్టేడి బాల్ రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం గత ఏడాది బాధ్యతలు నిర్వహించిన కమిటీ సభ్యులు నూతన కమిటీకి బాధ్యతలు అప్ప జెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ జితేందర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామ గ్రామాభివద్ధికి సహకరించాలని వారు కోరారు.

చైర్మన్‌గా జితేందర్, వైస్ చైర్మన్‌గా ఇట్టేడి బాల్ రెడ్డి నియామకం పొందగా వీడిసి సభ్యులుగా బైరి లింగం,జోగు జనార్ధన్,మారంపల్లి రమేష్, మోత్కురి నవీన్ గౌడ్, మంగలి పెద్ద పోశెట్టి, పాశం శ్రీనివాస్, తలారి శంకర్ నియమితులయ్యారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ లింగంపల్లి రాజేందర్, కల్వరాల్ మల్లారెడ్డి, లోకని గంగారాం, మాజీ విడిసి మాజీ చైర్మన్ మోహన్, ముత్తన్న, గంగాధర్, గుజ్జరి నర్సయ్య, బొట్టు శ్రీను, గొల్ల గంగాధర్, జెగ్గ గంగా దాస్ ఎన్నికయ్యారు.

రైతు బంధు, రైతు బీమా అమలు చేయాలి

- సహకార సంఘం సమావేశంలో రైతుల అభిప్రాయం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



మాట్లాడుతున్న పలువురు

10 ఎకరాలు కలిగి ఉన్న రైతులకు రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలు చేయాలని రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలా భూములు, చెరువులో సాగులో లేని భూములకు రైతుబంధు అస్సలు ఇవొద్దని, ఆదాయ పన్నులకు సంబంధం లేకుండా 10 ఎకరాలు కలిగిన రైతులకు రైతుబంధు, రైతు బీమా ఇవ్వాలని తెలిపారు. ప్రతి సీజన్ ప్రారంభ సమయం జూన్ 10లోపు, నవంబర్ 15లోపు రైతుబంధు అందే విధంగా చూడాలని రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అదివారం మండలంలోని రాంపూర్-డి సహకార సంఘ ప్రత్యేక మహాజన సభ సమావేశాన్ని సహకార సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశానికి జిల్లా సహకార అధికారి (డిసిఓ) ఎస్.శ్రీనివాస్‌రావు, నిజామాబాద్ రూరల్ ఏడిఏ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు. సహకార సొసైటీల పరిధిలోని రైతులు పాల్గొని రైతుబంధు పథకంపై రైతుల నుంచి పలు అభిప్రాయాలు సేకరించి మహాజన సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదికను అందజేయనున్నట్టు డిసిఓ, ఏడిఏ ప్రదీప్‌కూమార్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, బడా వ్యాపార వేత్తలు, డాక్టర్లు, లాయర్లు, 10ఎకరాలపైన ఉన్న వారందరికీ రైతు బీమా, రైతుబంధు ఇవ్వొద్దని, కౌలు రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా అందజేయాలని రైతులందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తీర్మాన కాపీలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారిని సంధ్యా రేఖా, వైస్ చైర్మన్ స్వామి, డైరెక్టర్లు రాజ్కుమార్, బోక్క గంగాధర్, మాజీ సర్పంచ్లు తిరుపతి, తెలు గణేష్, అశన్న, రవి, కాంగ్రెస్ మండల కార్యదర్శి లచ్చుమొల్ల దత్తాద్రి, లచ్చుమొల్ల రాజు, సోసైటి సిబ్బంది నాగేశ్వరరావు, బాస్ ప్రభు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండలకేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ చిన్న నాన్న శంకర్ ఇటీవలే అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మాజీ చీఫ్ విప్ ఈరవత్రి అనిల్ కలిసి పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏర్గట్ల, కమ్మర్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, సుంకెట రవి, నాయకులు గడ్డం లింగారెడ్డి, పెద్దిరెడ్డి రవి, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, మునిరొద్దీన్, సంజీవ్ యాదవ్, సున్నపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

బాల సాహిత్య పురస్కారం అందుకున్న దేగల వైష్ణవి



బాల సాహిత్య పురస్కారంను అందుకుంటున్న వైష్ణవి

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ గ్రామానికి చెందిన బాల రచయిత్రి దేగల వైష్ణవి,పెందోట సాహిత్య పీఠం తరపున 2023 సంవత్సరానికి గాను బాల సాహిత్య పురస్కారం అందుకున్నట్లు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. వైష్ణవి రాసిన చిన్నారి కథలు అనే పుస్తకానికి ఈ పురస్కారం లభించిందని అన్నారు. సిద్ధిపేటలో జరిగిన కార్యక్రమంలో సాహిత్య పీఠం అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పురస్కారం అందుకుందని, కార్యక్రమానికి వచ్చిన కవులు,ప్రముఖులు వైష్ణవిని అభినందించారని తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని ఖిల్లా డిచ్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011-2012 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షునిగా రవికుమార్ వ్యవహరించారు. సీనియర్ ఉపాధ్యాయులు అమరేశ్వర్, గిరి, రాజు, శ్రీను, సివిఆర్, సునీత, కల్యాణి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులు ఇష్టపడి చదివి ర్యాంకులు సాధించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని క్షత్రియ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థుల ప్రతిభ పురస్కార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సరస్వతి ఉంటే లక్ష్మి దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. పిల్లల ఆలోచనల మేరకే తల్లిదండ్రులు ముందుకు సాగాలని చెప్పారు. చదువుకోవాలని మానసికంగా ఒత్తిడి తీసుకొని రావద్దని, వారికి ఇష్టమైన కోర్సులలో చేర్పించి ప్రోత్సహించాలని అన్నారు. క్షత్రియ సంఘానికి చెందిన విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు సంపాదించి అందరి ఆదరాభిమానాలకు పాత్రులు కావాలన్నారు. పదో తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు సాధించి సన్మానం పొందుతున్న విద్యార్థులకు అభినందించారు.



విద్యార్థినిని సన్మానిస్తున్న పలువురు

పదో తరగతి, ఇంటర్‌లోనీ ఉత్తమ విద్యార్థులకు పూలమాలలు, శాలువా, మెమోంటో, ప్రశంసా పత్రం, మెడల్స్‌తో ఘనంగా సన్మానం చేశారు. క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ ఎన్నికలను నిర్వహించిన కమిటీ సభ్యులతోపాటు ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు శాలువా, మెమొంటోలతో సన్మానం చేశారు. కార్యక్రమ కన్వీనర్‌గా ఘటడి రాజేష్, కో కన్వీనర్ గా సాత్ పుతే గణేష్ గౌరవ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పండిత్ ప్రేమ్, కౌన్సిలర్ సంగీత కాందేశ్, సలహాదారులు దోండి బుడ్డు శంకర్, పడాల్ గణేష్, రిటైర్డ్ తహసిల్దార్ కర్తన్ కిషన్, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ బాదాం స్వామి, సమాజ్ ఉపాధ్యక్షులు జెస్సు ఆనంద్, డీకే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు సంతని విజయ్, బారడ్ కిషోర్, యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్ తదితరులు పాల్గొన్నారు.





నిజామాబాద్ సిటీ: డిఎస్ పార్థీవదేహాన్నికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్,



ఏర్గట్లలో...

డిఎస్‌కు పలు పార్టీల నాయకుల నివాళ్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో శనివారం మతి చెందారు. డీఎస్ భౌతిక కాయాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్‌లోని ఆయన నివాసానికి తరలించారు. ఈసందర్భంగా పలు పార్టీల నాయకులు ఆదివారం సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు.

సీపీఎం జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్‌బాబు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా నుంచి అంచలంచెలుగా ఎదిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు సార్లు పిసిసి అధ్యక్షుడు అవ్వటంతో పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన చరిత్ర ఆయనదని తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ఉండి రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం పట్ల ఎంతో కషి చేశారని, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందర్నీ కలుపు పోయే మనస్తత్వం గల నాయకుడని అన్నారు. సౌమ్యుడిగా ఉంటూ ప్రజల మన్ననలు పొందారని ఆయన మరణానికి సిపిఎం పార్టీగా తీవ్ర సంతాపాన్ని తెలుపుతున్నామనారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, కమిటీ సభ్యులు వై.గంగాధర్, విగ్నేష్, నాయకులు కటారి రాములు, తదితరులు, పాల్గొన్నారు.

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో..

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్, రాష్ట్ర నాయకులు రామకష్ణ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, పివైఎల్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అనిస్, డాక్టర్ సత్యనారాయణ డి.శ్రీనివాస్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

ధర్మపురి శ్రీనివాస్ మతి పట్ల సిపిఐ సంతాపం..

పిసిసి మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ తాను విద్యార్థి దశ నుంచి తుది శ్వాస వరకు రాజకీయాల్లో అనేక పదవుల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందించడం జరిగిందని సిపిఐ నాయకులు తెలిపారు. డీఎస్ పార్థివదేహానికి సిపిఐ బందం పూలమాలవేసి నివాళు లర్పించారు. బందంలో పి.సుధాకర్, కే.భూమయ్య, వై.ఓమయ్య, కే.రాజయ్య, పి.ముత్యాలు, రంజిత్ కుమార్, రాధా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ మృతికి మండలంలోని పలువురు కాంగ్రెస్ ప్రముఖులు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్కు మోహన్ రెడ్డి, ఏలేటి విజయ్ రెడ్డి, లోక సుభాష్, బద్దం సాగర్ రెడ్డి, చందా జైడి రవి, ఏలేటి మల్లారెడ్డి, ముజ్జు, పోల ప్రవీణ్, అబ్రార్ తదితరులున్నారు.

ఏర్గట్ల : మాజీ పీసీసీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ మృతికి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అతని చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి, మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్ మాట్లాడుతూ...ధర్మపురి శ్రీనివాస్ మరణం పార్టీకి తీరని లోటని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన తమ గ్రామంలో పుట్టి, ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పేరుప్రఖ్యాతలు గడించడం గర్వకారణమని అన్నారు.ఇ ందులోభాగంగా కిసాన్ ఖేత్ మండలాధ్యక్షులు ముస్కు మోహన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి, నాయకులు బద్దం లింగారెడ్డి, బొర్రన్న, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ : స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాజీ మంత్రి డి.శ్రీనివాస్ అత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాకు పెద్ద దిక్కుగా ఉన్న నాయకుడు అవినీతి మచ్చ లేని రాజకీయం చేసిన శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

- ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్‌లో 02, పొలిటికల్ సైన్స్ 01 సబ్జెక్టు బోధించుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. ఆయా సబ్జెక్టులలో 55శాతం మార్కులతో పిజి, పిహెచ్‌డి నెట్టు సెట్టు బోధనా అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు జులై 1న సాయంత్రంలోగా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేరుగా దరఖాస్తులు ఇవ్వాలని, జులై 3న ఇంటర్వ్యూలు ఉంటాయని ఆయన తెలిపారు.

గుంత పూడ్చాలి

- సీపీఐ(ఎం) నాయకులు నన్నేసాబ్



నవతెలంగాణ-కోటగిరి

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ పక్కన ప్రమాదకర గుంతలను పూడ్చాలని, విద్యార్థులకు రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి గుంత ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వం ఏడు కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ భవనం నిర్మించి, గుంత పూడ్చడం మర్చిపోయిందన్నారు. సుమారు 350 మంది విద్యార్థులకు గుంత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చినుకులేక చింత

- మద్నూర్ మండలంలో కురవని వర్షం
- పంటలకు నష్టం
- రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-మద్నూర్

మండలంలో వర్షం జాడలేదు. అడపాదడపా కురిసిన వర్షానికి రైతులు విత్తనాలు విత్తుకున్నారు. అప్పటినుంచి భారీ వర్షం కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మండలంలో పెసర, మినుము, కంది, సోయా, పత్తి పంటలను రైతులు సాగుచేస్తున్నారు. గత వారం రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉంటున్నప్పటికీ భారీ వర్షం కురవడం లేదు. దీంతో వేసిన పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అల్పపీడన ప్రభావం వలన అక్కడక్కడ వర్షాలు పడ్డప్పటికీ మద్నూర్ మండలంలో వర్షం కరువైంది. సాగుచేసిన పంటలకు సరైన సమయంలో వర్షం పడకపోవడంతో పంట ఎదగడం లేదు.



వర్షాలు లేకపోవడంతో ఎదగని పంట

ఊపందుకున్న వ్యవసాయ పనులు

నవతెలంగాణ-బిచ్కుంద

గత 2,3 రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. గత 15 రోజులుగా అక్కడక్కడ అడపా దడపా వర్షాలతో రైతన్నలు దిగులు పడ్డారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాల్లోకి నీరు చేరడంతో వరి నాట్లు వేయడానికి రైతన్నలు నడుం బిగించారు. గత 15 రోజుల క్రితం చేండ్లల్లో అలికిన సోయా, పెసర, మినుము, పత్తి నాట్లుకు వర్షాలు పడకపోవడంతో దిగులు చెంది రైతులు స్ప్రింక్ లెస్‌ల ద్వారా కడవలతో మొక్కలకు నీరు అందిస్తూ కాపాడడానికి ప్రయత్నించారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలకు ఊపిరి పోసినట్టు అయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఆరుతడి పంటలకు ఇబ్బంది లేకపోవడంతో వరి నాట్లు వేసుకోవడం కోసం అవసరమైన దమ్ము పనులు మొదలుపెట్టి వడ్లపై గడ్డి మందు స్ప్రే చేస్తూ పొలాల్లో నాట్లు వేయడానికి సిద్ధం చేస్తున్నారు.



వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-పిట్లం

గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైనట్టు ఎస్సై నిరేష్ తెలిపారు. ఈ ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మడిదల గ్రామ బస్టాండ్‌లో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (30-35) మృతదేహం ఉన్నట్టు గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వ్యక్తి శవం కుడి చేతిపై త్రిశూలం ఆకారంలో పచ్చబొట్టు ఉన్నట్టు గుర్తించారు. ఈ వ్యక్తి గురించి తెలిసిన వారు 8712656730, 8712656751 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ కోరారు.



గుర్తుతెలియని మృతదేహం

ఏకగ్రీవంగా లారీ ఓనర్ అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికైన లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్షులు అబ్దుల్ కుద్దూస్, ఉపాధ్యక్షులు కుమ్మరిదత్తు, సెక్రటరీ షేక్ కరీం, క్యాషియర్ ఆసిఫ్ బేగ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు కుద్దూస్ మాట్లాడుతూ.. కమిటీ కార్యవర్గం, సభ్యులందరి అభీష్టం మేరకు కొనసాగుతూ ముందుకు తీసుకెళ్తూ లారీ ఓనర్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ సభ్యులు పాల్గొన్నారు.

పొతంగల్ మీదుగా మహారాష్ట్రకు

- తరలివెళ్తున్న భారీ వాహనాలు
- చెక్‌పోస్టు ప్రాంతాల నుంచి మళ్లింపు

నవతెలంగాణ-పొతంగల్

భారీ వాహనాలు చెక్‌పోస్టు ప్రాంతాల నుంచి వెళ్లాల్సి ఉన్నా.. నిబంధనలకు విరుద్ధంగా పొతంగల్ మీదుగా మహారాష్ట్రకు తరలివెళ్తున్నాయి. భారీ ఉకన లారీలతో పాటు.. వివిధ సరుకు తరలించే భారీ వాహనాలు మహారాష్ట్రకు వెళ్తున్నాయి. అప్పుడప్పుడు పోలీసులు తనిఖీలు చేపట్టినా.. వారి కండ్లు కప్పి వాహనాలు తరలిపోతున్నాయి. భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వాటి రాకపోకల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రయాణిస్తున్న భారీ వాహనాలు

మౌలిక సదుపాయాలేవీ..?

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట (సాటాపూర్ ఫారం) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పాఠశాల మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించక అసంపూర్తిగా మూత్రశాలలు కులాయిలు నిర్మించి వదిలివేశారు. పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వారికి మూత్రశాలలు లేక నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ప్రత్యేక నిధుల నుంచైనా ఈ పనులను పూర్తి చేయించాలని వారు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికపైన మౌలిక సదుపాయాలను కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పూర్తికాని పనులు

రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్

నవతెలంగాణ-బోధన్

దండోరా రజతోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని టీ-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ అన్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలోని జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దండోర రజతోత్సవ వేడుకల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జులై 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతు న్నారని తెలిపారు.

కావున నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంఆర్పీఎస్ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబారి లక్ష్మణ్, మందర్న నాగురావ్, చంటి, సుభాష్, నాగురావు, మైనార్టీ నాయకులు గౌస్, తదితరులు, పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మొక్కలు నాటిన పైడి ఎల్లారెడ్డి



మొక్కను నాటుతున్న పైడి ఎల్లారెడ్డి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రం, జప్తి, జాన్కంపల్లి గ్రామాలలో పైడి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాజదాసు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ఒక మొక్క పెట్టే నాటే ఆలోచనలో భాగంగా మండల కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం బాల వికాస్ వ్యవస్థాపకులు పైడి ఎల్లారెడ్డి ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట గంపల వెంకన్న, కిష్టయ్య, దేవి సింగ్, మోహన్, ప్రశాంత్, హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈసారైనా పాఠశాల ఉపాధ్యాయుల కొరత తీరేనా?

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో గత ఏడాది ఇద్దరు ఉపాధ్యాయులతో పదవ తరగతి వరకు పాఠశాలలను నడిపించి, 100శాతం సాధించిన ఘనత ఉపాధ్యాయులకే దక్కింది. గత ఏడాది ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని పలుమార్లు గ్రామస్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఈసారైనా ఈ పాఠశాలకు విద్యార్థులకు తగినంత ఉపాధ్యాయుల నియామకం జరగాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఇటీవల ఈ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా పాఠశాల పరిస్థితులను ఆయనకు వివరించగా వచ్చే ఏడాది ఉపాధ్యాయులను నియమించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ఈ సారైనా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులను నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



జిల్లా పరిషత్ పాఠశాల

వాటర్ ప్యూరిఫై సిస్టం ప్రారంభించిన ఎమ్మెల్యే



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో శనివారం రాత్రి వాటర్ ప్యూరిఫై సిస్టంను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, వాసురెడ్డి, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, బోయిని విఠల్, ఠాగూర్, ఇమామ్ గులాము హుస్సేన్, షాహిద్ పాషా, గణేష్, తదితరులు ఉన్నారు.

ఘనంగా పోచమ్మ పండుగ



పండుగలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

గోపాల్‌పేట్, మెదక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు మండల కేంద్రంలో గల పోచమ్మ ఆలయం వద్ద పండుగ ఆదివారం నిర్వహించినట్టు ఆటో యూనియన్ అధ్యక్షులు గణేష్ తెలిపారు. మండల కేంద్రంలో గల నల్ల పోచమ్మ దీవెనలతో తాము ఆటోలను నడుపుతున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎరాజ్‌పల్లి కళాకారిణికి మహానంది జాతీయ పురస్కారం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారిణి కుర్రోళ్ల లక్ష్మీ ఆదివారం కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో సినీనటులు ఆర్ఎస్ నందా చేతుల మీదుగా తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని భారతరత్న పివి నరసింహారావు జయంతి ఉత్సవాల 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహానంది జాతీయ పురస్కారాలు నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఎరాజ్‌పల్లికి చెందిన కుర్రోళ్ళ లక్ష్మి జానపదకళా రంగంలో చేస్తున్న విశిష్టమైన సేవలకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారని తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్‌రావు తెలిపారు. జానపద కళారంగంలో పాటలు పాడుతూ తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా లక్ష్మి అవార్డు అందుకున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు.



పురస్కారం అందుకుంటున్న లక్ష్మి

బోధన్‌లో ఘనంగా బోనాల పండుగ



బోనాల పండుగలో పాల్గొన్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో మున్నూరు కాపు, యాదవుల సంఘం, గాండ్ల తేలియాకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో మహాలక్ష్మి ఆలయానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. చెక్కి తర్వ నుంచి మహాలక్ష్మి ఆలయం వరకు మహిళలు కాలినడకన బయలుదేరారు. అనంతరం ఉత్సాహంగా ఆలయంలో బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గాండ్ల తేలికుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి హనుమాండ్లు, ఉపాధ్యక్షులు శివయ్య, సురేష్, చిన్న సాయిలు, సుధాకర్, అయ కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు అందించడం హర్షనీయం

నవతెలంగాణ-రామారెడ్డి

పేద ప్రజలకు హెల్త్ కార్డులు అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్దికుంటలో వైద్య బృందం పేదప్రజలకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఉచితంగా మందులు అందించినందుకు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతుబంధుపై అభిప్రాయ సేకరణ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పది ఎకరాల వరకు రైతుకు రైతుబంధు అందించాలని అభిప్రాయపడ్డారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యాలయం 2002-2003 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పెద్దమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధిరాములు, వీరయ్య, ఎల్లం, మహేష్, విద్యార్థులు శ్రీకాంత్, భాస్కర్, రాజు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మంగల్‌పాడ్ చెరువు కట్టపై కట్ట మైసమ్మ ప్రతిష్ట

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పాడ్ గ్రామాభివృద్ధి కమిటీ, స్థానిక గంగపుత్ర సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చెరువు కట్టపై కట్ట మైసమ్మ ప్రాణ ప్రతిష్ఠను ఆదివారం ఏర్పాటు చేశారు. శ్రీశ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ చేతుల మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. శ్రీశ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్‌ను గ్రామ మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. మహిళలు, గ్రామపెద్దలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ
నిజామాబాద్
సోమవారం | జులై 01, 2024 | www.navatelangana.com

రైతుల ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-గాంధారి



మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో రైతుబంధు పథకంపై రైతులు, సంఘం సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ సాయికుమార్, ఎంపిటిసి తూర్పు రాజులు, గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ప్రత్యేక అధికారిగా డీఆర్/డీసీఏవో కామారెడ్డి రామ్మోహన్, మానిటరింగ్ అధికారి కె.సురేష్, ఏవో నరేష్, కార్యదర్శి మోహన్‌రెడ్డి, సిబ్బంది సాయిలు, సాయిరాం, కమిటీ సభ్యులు, రైతులు ు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఆర్థికసాయం అందజేస్తున్న రైసింగ్ యూత్‌సభ్యులు

నందిపేట్ మండలం మారంపల్లికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న చౌకి లావణ్యకు ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామానికి చెందిన రైసింగ్ యూత్ సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు భూమేష్, సెక్రెటరీ వడ్డారి సంతోష్, క్యాషియర్ కుందేని గణేష్, సభ్యులు వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్‌కి బాత్ కార్యక్రమం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మన్‌కి బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు తుకారం తెప్పవార్, రాష్ట్ర బిజెవైఎం నాయకులు కృష్ణ పటేల్ రౌట్‌వార్, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ తులావర్, సోషల్ మీడియా పార్లమెంట్ కమిటీ మెంబర్ శ్రీపాద పటేల్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడపొద్దు



మాట్లాడుతున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-సదాశివనగర్

మద్యం తాగి వాహనాలు నడుపవద్దని పోలీసులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. రైతులు హెల్మెట్ ధరించాలన్నారు. ఆన్‌లైన్ మోసలకు గురికావొద్దని సూచించారు. విత్తనాలను జాగ్రత్తగా కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా కొత్తవారు ఫోన్‌చేస్తే ఓటిపి చెప్పకూడదని వివరించారు. కార్యక్రమంలో ఏఎస్సై గంగాసాగర్, పోలీసులు సాయిలు, బాల్‌చంద్రం, అజార్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఊర పండుగ



ఊర పండుగలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మల్లూరు గ్రామంలో ఊర పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మనోహర్, మల్లూరు సొసైటీ చైర్మన్ కళ్యాణి విఠల్‌రెడ్డి, నాయకులు బుడిమే శ్రీనివాస్, పెద్ద అంజయ్య, ఒంటరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో ఐఎంఎ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు హెల్త్ క్యాంపులో పాల్గొని 400 మందికి హెల్త్ చెకప్‌లు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమణ, నవీన్‌కుమార్, అరవింద్, ప్రవీణ్‌కుమార్, సమీనా, కృప, రవీందర్‌రెడ్డి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

10 ఎకరాల వరకు రైతుబంధు ఇవ్వాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-సదాశివనగర్

10 ఎకరాల వరకు రైతుబంధు ఇవ్వాలని రైతులు కోరారు. ఆదివారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, ఉత్నూర్, సదాశివనగర్ రైతు వేదికలో పద్మాజివాడి సొసైటిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గుట్టలకు, రియల్ ఎస్టేట్, ప్రభుత్వ ఉద్యోగులకు, ఎమ్మెల్యేలకు, ఎంపిలకు రైతుబంధు ఇవ్వొద్దని సూచించారు. రైతు సాగుచేసే భూములకు మాత్రమే రైతు బంధు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, సొసైటీ చైర్మన్‌లు కమాలకర్‌రావు, సదాశివరెడ్డి, గంగాధర్, ప్రభాకర్‌రావు, క్లష్టర్ ఆఫీసర్ నగేష్, సిఈఓలు బైరయ్య, విగ్నేష్, దేవేందర్, నహిమొద్దీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాకతో పోలీసు బందోబస్తు

నవతెలంగాణ-సదాశివనగర్



బందోబస్తులో ఉన్న పోలీసులు

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ శనివారం మృతి చెందారు. ఆదివారం నిజామాబాద్‌లో అంత్యక్రియలకు వెళ్లిన సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాలుగేళ్ల భూవివాదానికి తెర

దళిత కుటుంబానికి దక్కిన న్యాయం
ఊరిపి పీల్చుకున్న పోలీసులు, గ్రామస్తులు

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్

మండలంలోని మోతే గ్రామంలో గత నాలుగేళ్లగా రగులుతున్న భూ వివాదం ఇటీవల ఎట్టకేలకు పరిష్కారమైంది. దీంతో భూమి కోసం పోరాడుతున్న దళిత కుటుంబం, పోలీసుల, రెవెన్యూఅధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలు ఇలా ఉన్నాయి...

గ్రామంలోని రాజరాజేశ్వర దేవాలయం భూమి ప్రక్కన సర్వే నంబర్ 333 లో ఎకరం 20 గుంటల భూమి 1962 సంవత్సరం నుండి ఇసపెల్లి గంగారాం, ఇసపల్లి నడిపి గంగారం అనే వ్యక్తుల పేరుపై రికార్డుల్లో నమోదై ఉంది. కాగా అప్పట్లో ఈ భూమిని ఇస్సపల్లి గంగారం రాజరాజేశ్వర స్వామికి ఇచ్చారని, దేవాలయానికి ఇచ్చిన భూమిపై ఎవరు అబద్దమాడరు అనే నమ్మకంతో పేరు మార్పిడి చేయించలేదని గ్రామస్తులు పేర్కొనేవారు. మా తాత ఆ భూమిని దేవాలయానికి ఇవ్వలేదని రికార్డు ప్రకారం భూమి తమదేనని ఇస్సపెల్లి గంగారాం మనుమడు ఇస్సపల్లి రవి గ్రామస్తులకు తెలిపారు. దీంతో గ్రామస్తులు ఆ భూమికి రవి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను నాలుగు సార్లు తొలగించి హద్దురాళ్ళను సైతం తొలగించారు. అడ్డుకోబోయిన రవి కుటుంబంపై దాడి చేశారు. సాంఘిక బహిష్కరణ విధించారు. రెవెన్యూ అధికారులు సర్వే జరిపి ఆ భూమి ఇస్సా పెల్లి గంగారం వారసులకు చెందుతుందని తేల్చి చెప్పారు. అయినా గగ్రామస్తులు ఆ భూమి దేవాలయానిదేనని పట్టుబట్టారు. గ్రామస్తులు చేసిన దాడిపై ఇస్సపల్లి రవి 2023లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. గత సంవత్సరం సిపిగా బాధ్యతలు చేపట్టిన కల్మేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపి ఆదేశాలు జారీ చేయగా పోలీసులు సైతం గ్రామస్తులకు చాలాసార్లు కౌన్సిలింగ్ నిర్వహించారు.

చట్ట ప్రకారం ఇసపెల్లి గంగారంకు చెందిన ఎకరం 20 గుంటల భూమి వారి వారసులకే చెందుతుందని, గ్రామస్తులకు ఎటువంటి హక్కు లేదని దానిపై ఎటువంటి అజమాయిషి చేసిన కేసులు నమోదు అవుతాయని నచ్చ చెప్పారు. అయినప్పటికీ గ్రామస్తులు గత బుధవారం తిరిగి దాడి చేసి ఇస్సపల్లి గంగారం భూమికి పాతిన హద్దురాళ్ళను ఫెన్సింగ్ ను చెరిపేశారు. ఈ విషయాన్ని గంగారం కుటుంబీకులు వేల్పూర్ పోలీసులకు తెలపడంతో వారు మోతే గ్రామస్తులను పిలిపించి చట్టాన్ని చేతిలోకి తీసుకున్నందుకు రిమాండ్‌కు వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. దీంతో గ్రామస్తులు తమ నిర్ణయాన్ని మార్చుకొని ఇకనుండి ఆ భూమి జోలికి వెళ్లబోమని గంగారాం కుటుంబీకులకు రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. కాగా వీరి కుటుంబీకులు సైతం దేవాలయానికి తమ వంతుగా 24 గుంట భూమిని విరాళంగా రాసి ఇచ్చారు. దీంతో గత నాలుగేళ్లగా రగులుతున్న భూవివాదం పరిష్కారం కావడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



విబాదానికి కారణమైన భూమి ఇదే..



ప్రారంభం కానున్న లిఫ్ట్

లిఫ్ట్ పనులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని ముల్లంగి, బొంకన్ పల్లి గ్రామాల రైతులు పంట పొలాలను సుమారు వెయ్యి ఎకరాలు సాగు చేసుకోవడం కోసం గత ప్రభుత్వం అదనపు పైపులైన్ ఏర్పాటు చేయుటకు రూ. 11.70 కోట్లు నిధులను మంజూరు చేసింది. వాటి పనులను రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. మార్చు 2024 వరకు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. పనులు పూర్తి కాకుండానే లిఫ్ట్ ప్రారంభోత్సవం సోమవారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంకా మూడు కిలో మీటర్ల పైపు లైన్ వేయాలి, లక్నపూర్‌లో పంపు హౌజ్ నిర్మించాల్సి ఉంది. వీటిని పూర్తి చేయకుండానే నీటి సరఫరా ప్రారంభించనుండడంతో పనులు ఇంత వరకే నిలిచిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి లిఫ్ట్ ద్వారా నీరు అందించి పంట పొలాలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

నేడు లిఫ్ట్ ప్రారంభోత్సవం

మండల కేంద్రంలోని ధర్మోరా, లక్నాపూర్ గ్రామాల మధ్య అదనపు పైప్‌లైన్ ద్వారా ముల్లంగి, బొంకన్ పల్లి గ్రామాల రైతులకు సాగు నీరు అందించడానికి లిఫ్టను సోమవారం ప్రారంభిస్తున్నట్లు జిల్లా జెడ్పీ చైర్మన్ డి. విఠల్ రావు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలి

నరసింహ మూర్తి
ముగిసిన పత్రీజీ ధ్యాన్య మహా యజ్ఞం

నవతెలంగాణ-ఆర్మూర్



శ్రీ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహా శక్తి క్షేత్రం పిఎంసి వారి సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పత్రీజీ ధ్యాన మహాయజ్ఞం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంగళగిరి నరసింహ మూర్తి విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని తెలిపారు. ధ్యానం వల్ల అనేక మానసిక సమస్యలు దూరం అవుతాయని అన్నారు. ధ్యానాన్ని క్రమం తప్పకుండా చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పిఎస్‌ఎస్ఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కష్టారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారం, బోధన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల గంగారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ సెక్రెటరీ కూనింటి శేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి లక్ష్మారెడ్డి, ప్రధాన సలహాదారులు బొడ్డు దయానందు, సభ్యులు అమరవాజీ శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, గంగ మోహన్, రాజారాం,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని జర్నలిస్ట్ కాలనీ యందు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం నిర్వహించే స్వచ్చ కాలనీ సమైఖ్య కాలనీ కార్యక్రమం నేటితో 51 వారం విజయవంతంగా నిర్వహించామని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సుంకే శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈనాడు అశోక్‌కు నివాళులు అర్పించి. రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆయన లేని లోటు మా కాలనీకి తీరని లోటని అశోక్‌కు స్వచ్ఛధనం అంటే ఎంతో ఇష్టమని అన్నారు. ు భారత్‌ను పకడ్బందీగా నిర్వహించి ఆర్మూర్ ప్రజాలు మన్ననలు పొందిన వ్యక్తి , పత్రిక రంగం లో ఎన్నో అవార్డులు పొందారని కొనియాడారు. అంతేకాదు జర్నలిస్ట్ కాలనీ సభ్యులు వచ్చే వర్షాలను దృష్టి లో ఉంచుకుని ప్లాస్టిక్ కవర్లను చెత్త బుట్టలోనే వేయాలని అ్నఅ్నరు. లేకుంటే అవి మురుగు కాల్వలు చేరి నీరు నిల్వ అయ్యి దోమలతో పాటు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ అనీ తెలిపారు. అందుకు కాలనీ పెద్దలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో, కొక్కెర భూమన్న, కమలకర్, రాజు, గడ్డం శంకర్, ఎల్ టి కుమార్, సతీష్, గణేష్, భూమయ్య, సాయన్న, రాజ్ కుమార్, రవి, బబ్లూ, అవెజ్,జీవన్ పాల్గొన్నారు.

ఉమ్మనీరుతో అపాయం

● **అవగాహనతో వ్యవహరిస్తే ఉపయోగం**

నవతెలంగాణ-నిజామాబాద్

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం మంది శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు. నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం ఉమ్మనీరు కారటం లేదా లీకవడం.

ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణీ స్త్రీలలో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువుకు కదలికలకు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణ ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన రెండు వారాల్లోపు ఉమ్మనీరు, సంచి క్రమంగా నీటితో నిండి ఉంటుంది. పది వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లు, లిపిడ్స్, ఫాస్ఫలిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం మొదలవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చేసరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చేసరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తి అయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

గర్భంలో సమస్యలు


ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చక మునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భందాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మసంచి అపరాయువు పగిలిపోవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'స్పాన్‌టేనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

కారణాలు ఇవి..

బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ లేక గాయాలు లేదా ఉమ్మనీటి సంచి నిర్మాణంలో లోపాలు ఆమ్నియోసెంటిసిస్ టెస్టు కూడా ఒక కారణం. ఈ టెస్టు వల్ల సాధారణంగా పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడానికి ఈ టెస్టు చేస్తారు. ఇందులో గర్భసంచిలోకి సూదిని గుచ్చి ఉమ్మనీటిని తీసి ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నిసార్లు ద్రావకాలు అధికంగా విడుదల అవుతాయి. మరి కొన్ని సందర్భాల్లో చుక్కలుగా నీరు ఉబికి వస్తుంది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీన్ని వీలైనంత తర్వగా పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉమ్మనీరు తగ్గ నెలలు నిండకు ముందే శిశువు జన్మించడానికి కారణం అవుతుంది. ఉవ4్మసంచికి రంధ్ర పండి ఉమ్మనీరు కారటం ప్రారంభించిన 24 గంటల్లోనే పిండం ఇన్‌ఫెక్షన్‌కి గురయ్యే అవకాశముంది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే ఉమ్మసంచికి రంధ్రం పడితే పిండం వృద్ధికి అవరోధం ఏర్పడే అవకాశాలున్నాయి. కొన్నిసార్లు ఉమ్మ సంచికి రంధ్రం పడినప్పుడు దానంతట అదే నయం అవ్వొచ్చు.

జాగ్రత్తలు ఇలా..

కొన్ని సందర్భాలలో యూరిన్ లీకేజిని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజీగా భావించి ఆపోహపడతారు. దాదాపుగా 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి.



ఉమ్మనీరు లేకేజీని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయికంటే ఉమ్మనీరు తక్కువున్నప్పుడు ఎక్కువ నీళ్లు తీసుకోవాలి.

సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు..

సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను.

మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ థియేటర్ వైపు .."

ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?"

'నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లిపోయారు.

డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.. , జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్‌కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.

ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.

నర్స్ కొన్ని నిముషాల తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ గారి కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. శ్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ శ్మశానానికే వెళ్లారు" అని చెప్పింది. ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. మన బాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ పోవడమే మన కర్తవ్యం అన్న గొప్ప సందేశం డాక్టర్ బీ.సీ.రాయ్ బీవితం.



బెంగాల్ సీఎంగా..

పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్థాన్) విడిపోయిన కీలక సమయంలో (1948) బెంగాల్ సీఎం పదవిని ఆయన చేపట్టారు. సీఎం పదవికి ఆయన పేరును ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. 1948 జనవరి 23 నుంచి 1962 జూలై 1 వరకు బెంగాల్ సీఎం పదవిలో బిధాన్ చంద్రరాయ్ కొనసాగారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఒక వైపు సీఎంగా ఉంటూనే.. మరోవైపు కోల్‌కతాలోని తన ఆస్పత్రిలోనూ వైద్యసేవలకు ఆయన అంకితమయ్యేవారు. రోజువారీగానే 1962 జూలై 1న (ఆయన పుట్టిన తేదీ కూడా ఇదే) తన ఆస్పత్రిలో వైద్య విధులను ముగించుకొని ఇంటికి వెళ్లిన చంద్రరాయ్ పుస్తకం చదువుతూనే తుదిశ్వాస విడిచారు.

నేషనల్ డాక్టర్స్ డే

కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే. ఇంతటి మహోన్నత స్థానం కలిగిన వైద్యుల సేవలను, అంకితభావాన్ని స్మరించుకోవడానికి ఏటా ఒక రోజంటూ ఉంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏటా ఆ రోజున జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. దేశమంతా గర్వించే వైద్యుడిగా ఎదిగిన భారత రత్న, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతి అయిన జూలై 1ను 1991వ సంవత్సరం నుంచి 'నేషనల్ డాక్టర్స్ డే'గా ప్రకటించింది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. ఆ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలందించారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బెంగాల్‌లో మలేరియా విస్తరిస్తోంది. కానీ క్వినైన్ అందుబాటులో లేదు. బ్రిటీష్ ఆర్మీ కోసం కొనుగోలు చేసిన క్వినైన్ మార్కెట్ నుండి అదృశ్యమైంది. అప్పుడు బిధాన్ 'రే చాటిమ్ చెట్టు ఆకులతో మాత్రలు తయారు చేయమని చెప్పాడు. ఇది క్వినైన్ లాగా పని చేస్తుంది. మలేరియా రోగులు కోలుకుంటారు. బిధాన్ రాయ్ సలహా మేరకు చాటిమ్ చెట్టు ఆకులతో తయారు చేసిన మలేరియా మాత్రలు తయారు చేయబడ్డాయి. ఈ కొత్త 'క్వినైన్'తో చాలా మంది అనారోగ్యంతో చికిత్స పొందారు.

గాంధీజీ కోరిక మేరకు

1933లో మహాత్మాగాంధీ నిరాహార దీక్షలో ఉన్నప్పుడు.. ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీ బీసీ రాయ్‌తో మాట్లాడుతూ.. "నేను మీ చికిత్స ఎందుకు తీసుకోవాలి? మీరు నాలుగు వందల మిలియన్ల మంది నా దేశస్థులకు ఉచితంగా చికిత్స చేస్తారా?" అని అడిగారు. అందుకు బీసీ రాయ్ స్పందిస్తూ.. " లేదు గాంధీజీ.. నేను అందరికీ ఉచితంగా చికిత్స చేయలేకపోవచ్చు. కానీ ఇక్కడ నేను మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి చికిత్స చేయడం లేదు.. నా దేశంలోని నాలుగు వందల మిలియన్ల ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆయనకు చికిత్స చేయడానికి వచ్చాను" అని చెప్పారు. కలకత్తా మేయర్‌గా ఉన్నప్పుడు బీసీ రాయ్.. ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం, నగరం యొక్క మెరుగైన పౌర సౌకర్యాలను విస్తరించారు. స్వాతంత్ర్యం అనంతరం ఆయనను బెంగాల్ ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ భావించింది. కానీ బీసీ రాయ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. డాక్టర్‌గా కొనసాగాలనుకున్నారు. పాత్రికేయునిగా ఆయన సేవలు అందించారు. ఆ తర్వాత పెద్దల నిర్ణయంతో.. మనసు మార్చుకుని బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ రాయ్ తన చివరి రోజు వరకు వైద్యుడిగా బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేస్తూనే ఉన్నారు. మరణించడానికి ముందే తన కలకత్తా ఇంటిని నర్సింగ్‌హోమ్ నిర్వహణ కోసం విరాళంగా ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధిపై జ్యోతిబసుతో చర్చలు



రాజకీయంగా ఎన్ని విభేదాలున్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీసీ రాయ్ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ నేత జ్యోతిబసును ఇంటికి ఆహ్వానించి మరి చర్చించే వారు. ఒక ముఖ్యమంత్రి, ఒక విపక్ష నేత ఎలా ఉండాలో, ఎలా ఉంటే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందో వీరి సుహృద్భావ చర్చలు తెలియజేశాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) అగ్రనాయకులు జ్యోతిబసు సుదీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

వైద్యసేవా సంస్థలను నెలకొల్పడంలో కీలకపాత్ర

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పేరొందిన ఫిజీషియనే కాదు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఆయన కోల్ కతా మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత సెయింట్ బార్థాలమ్యూ హాస్పిటల్ లో పీజీ మెడిసిన్ కోర్సు చేశారు. అనంతరం రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్, రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ లో సభ్యత్వం సాధించారు. తాను చదువుకున్న కోల్ కతా మెడికల్ కాలేజ్ లోనే అధ్యాపకుడిగానూ పని చేశారు. పశ్చిమ బెంగాల్ లో జాదవ్ పూర్ టీబీ ఆస్పత్రి, చిత్త రంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్ వంటి అనేక ప్రతిష్టాత్మక వైద్యసేవా సంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, కల్యాణి, హబ్రా అనే ఐదు నగరాలను అభివృద్ధి చేశారు. దీంతో ఆయనకు 'ఆర్కిటెక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' అనే పేరు కూడా వచ్చింది.


ఆయన వీలునామా


చంద్రరాయ్ వీలునామాను అనుసరించి ఆయన ఇంటిని నర్సింగ్ హోంగా మార్చి, దానికి వాళ్ల అమ్మ అఘోర్ కామినీ దేవి పేరు పెట్టారు. బిహార్ లోని పాట్నాలో ఉన్న తన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ట్రస్టును కూడా ఏర్పాటుచేశారు. దానికి తొలి ట్రస్టీగా ప్రముఖ జాతీయవాది గంగాశరణ్ సింగ్ ను నియమించారు. బీసీ రాయ్ నేషనల్ అవార్డును కూడా1962లో ఏర్పాటుచేశారు. వైద్యం, రాజకీయం, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళల రంగాల్లో సేవలందించే వారికి 1976 నుంచి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ను స్థాపించడంలోనూ ఆయన ప్రధాన భూమిక నిర్వర్తించారు.

-అనంతోజు మోహన్ కృష్ణ

వెన్నునొప్పి పట్ల జాగ్రత్తలు అవసరం

నవతెలంగాణ-నిజామాబాద్





వెన్నుకు నొప్పి కలిగితే.. మనిషి మనుగడకే ఆటంకం ఏర్పడుతుంది. అందుకే వెన్నును జాగ్రత్తగా చూసుకోవాలి. నొప్పి వంటి సమస్యలొస్తే వైద్యుని సంప్రదించాలి. ఆహార నియమాలు, నిల్చునే ప్రక్రియ, రోజువారీ వ్యాయామం వంటి అంశాలు ఆరోగ్యకరమైన వెన్నుముకకు దోహదపడతాయి. మారిన జీవన శైలితో పాటు వెన్ను నొప్పితో బాధపడే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అందుకే ఆ సమయంలో జాగ్రత్త అవసరం. వెన్నునొప్పి, ఇతర వెన్నెముక సమస్యలకు ప్రస్తుతం మంచి శస్త్ర చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. కొందరిలో కుంటుంబంలోనే సాధారణంగా వెన్నునొప్పులు ఎక్కువగా ఉంటాయి. యాంకిలో జింగ్ స్పాండిలైటిస్, న్యూరో పెట్రామాటిస్, స్కోలియోసిస్, మెదడులోగాని, వెన్నుపుసలలో గాని ఉంటే కొన్ని ఆసాధారణత(అనామలీ)ల వల్ల వెన్నునొప్పి వస్తుంది. ఈ తరహా సమస్యలు పుట్టుకతో వచ్చే లోపాల కారణం గానూ వస్తాయి. దగ్గరి బంధువులను పెండ్లి చేసుకోవడం అన్నది ఈ తరహా సమస్యలకు ఎక్కువగా దోహదపడుతుంది. పిల్లలు స్కూల్‌బ్యాగ్ మోస్తున్న సమయంలో వాళ్ల భుజాలు పై ఒత్తిడి పడుతుంది. దీని వల్ల కూడా వెన్నునొప్పి రావచ్చు. అయితే ఆ కారణంగానే పిల్లలకు వెన్నునొప్పి వస్తుందనే అవంశంపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదు. వారి సామర్థ్యం కన్నా, ఎక్కు భారాన్ని మోసే సమయంలో ఒకటీ, రెండు తరాల తర్వాతి వారికి వెన్ను నొప్పి వస్తుంది.

ఎముక బలహీనమైపోతే ఎముక బలహీనమైపోయే అస్టియేపోరోసిస్, అస్టియో మలేసియా వంటి వ్యాధులు ఇప్పుడు బాగా పెరుగుతున్నాయి. దాంతో వచ్చే సమస్యలైన ఫ్రాక్చర్లు, ఇతర కాంప్లికేషన్స్ ఎక్కువ పైగా పొట్ట తగ్గించడానికి చేయించుకునే బేరియాట్రిక్ సర్జరీలతో కాల్షియం, విటమిన్ డి వంటి సప్లిమెంట్లు సరిగా అందకపోవడం వల్ల కూడా ఎముక సాంద్రత కోల్పోయి, ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. అంతకే వెన్నునొప్పి నివాణకు పూరి పోషకాలూ అందేలా చుడటం కూడా అవసరం. స్టెరాయిడ్స్, థైరాక్సిన్, గ్రోత్ హర్మోన్స్, కీమోథెరపీ వంటి సందర్భాల్లోనూ ఎముకలపై వాటి ప్రభావం ఉంటుంది. వెన్నెముక కూడా దానికి మినహాయింపు కాదు. సర్వైకల్‌డిస్క్ చాలా సందర్భాల్లో మెడ దగ్గర నుంచి భుజానికి నొప్పి వంటి సమస్య కనిపిస్తుంది.. ఇలాంటి సందర్భాల్లో భుజం నుంచి చేతి వేళ్ల వరకూ కాస్త బలహీనంగా మారినట్లుగా కూడా అనిపించవచ్చు. వెన్నెముకలలోని డిస్కులు ఒకదానిలో మరొకటి ఒత్తుకోవడం వల్ల ఈ సమస్య రావచ్చు. దాన్ని సర్వైకల్‌డిస్క్ ప్రొటాన్స్ అంటారు. దీని వల్ల వెన్నుల్లో కొన్ని శాశ్వత (ఇరివర్సిబుల్) మార్పులు రావచ్చు. అందుకే కొన్ని సందర్భాల్లో మందుగానే సమస్యను కనుకొని, తగిన చికిత్స తీసుకోవడం అవసరం. మరికొన్ని సందర్భాల్లో వెన్నులో నొప్పి, వీపునకు పైభాగంలో మెడ వద్ద ఉన్న వెన్నుపూసలలో నొప్పితోనూ రావచ్చు. ఇలాంటి ఈ సందర్భాల్లో మందులు కూడా పనిచేయనప్పుడు అత్యంత సునిశితంగా నిపుణులు శస్త్ర చికిత్స చేస్తారు. కొన్ని సందర్భాల్లో వెన్ను పూసలలో దేనికైనా దెబ్బ తగలడం వల్ల అవి ఉన్న స్థానిక నుంచి పక్కకు జరగొచ్చు అలాంటప్పుడు కూడా మున్ముందు సరాలకు సంబంధించిన కొన్ని సమస్యలను నివారించడానికి అత్యవసరంగా వెన్నుకు శస్త్ర చికిత్స చేయాల్సి వస్తుంది.

చిన్నప్పటి నుంచే జాగ్రత్తలు అవసరం

చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే వెన్నుకు ఏదైనా సమస్య వస్తే అది జీవితాంతం ఉంటుంది కాబట్టి, ఆ సమయంలో వారికి ఎలాంటి సమస్య రాకుండా చూడాలి. పిల్లలు స్కూల్ బ్యాగ్‌ను వీపు పై మోస్తున్నప్పుడు ఆది మరీ కిందికి జారిపోకుండా వీపుపై భాగంలో (అప్పర్‌బ్యాక్) ఉంచేలా చూడాలి. స్కూల్ బ్యాగ్ వీపుపై మోసురెళ్లకుండా చక్రాలపై రోల్ చేసేది ఉంటే మంచిది. పిల్లలు స్కూల్లోను, పెద్దలు పనులు చేసే ప్రదేశంలోనూ ఒంగి పోయినట్లుగా గాక, వెన్నును నిటారుగా ఉంచేలా కూర్చోవడం (కర్గానమికల్లీరైట్ పోజిషన్) అలవాటు చేయిస్తే మంచిది. సూర్యుడికి ఎక్స్‌పోజ్ అయ్యేలా ఆరు బయట తిరగడంతోపాటు మంచి వ్యాయామాలు చేయడం వల్ల ఎముకలకు సరైన పాళ్లలో కాల్షియం అంది గట్టిపడతాయి. బరువు తగ్గించుకోవడంతో వెన్నుపై పడేభారం తగ్గుతుంది. పొగాకు నమలడం, ఆల్కహాల్ తాడం వంటి దురలవాట్ల నుంచి దూరంగా ఉండాలి. వీలైనంత మేరకు దగ్గరి బంధువులతో వివాహాలను నివారించడమే మంచిది. కొన్ని మందులు వాడుతున్నప్పుడు ఎముకలపై వాటి ప్రభావాన్ని గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. మందుల బయోకెమికల్ స్వభావం. వాటి హానికర మైన ప్రభావం, విస్క్ వంటి అంశాలు తెలిసి ఉంటే క్వాలిఫైడ్ నిపుణులను సంప్రదించడం మంచిది.

కాటు తక్కువగా ఉండే శస్త్ర చికిత్సలు

మందులతో వెన్నునొప్పి తగ్గకపోతే... ఇప్పుడు అన్నిరకాల వెన్ను సమస్యలకూ, సర్వైకల్ డిజార్డర్స్‌కు చాలా సమర్థంగా చేయదగిన సర్జికల్ ప్రక్రియలు అందబాటులో ఉన్నాయి. అవసరాన్ని బట్టి వెన్నుకు ముందూ, వెనకా... ఇలా రెండువైపులా కూడా చెయదగిన సర్జరీలు అందుబాటులో ఉన్నాయి.

మాగ్నిఫికేషన్ : ఇప్పుడు మైక్రోస్కోప్ సహాయంతోనూ, వెన్నెముక వద్ద నుంచి వెలుగు ప్రసరింపజేయడం ద్వారానూ వెన్నెముకను పదింతలు పెద్దగా చూసి, సమర్థంగా శస్త్ర చికిత్స చేయడం సాధ్యమవుతోంది. వెన్నెముకలో భాగంగా మెడ నుంచి మొదలైన నడుము వరకూ 32 నుంచి 34 ఎముకలు ఉంటాయి. వీటిలో మెడల భాగంలో ఉండే ఏడు వన్నుపూసలను సర్వైకల్ స్పైన్‌గా చెబుతారు. శరీరం మొత్తం బరువును వెన్ను నేరుగానో, ఇతరత్రానో భరిస్తూనో ఉంటుంది. దాంతో మెడ భాగంలోని వెన్నుపూసలే ఆరగడం వల్ల ఒక్కోసారి వెన్నునొప్పి వస్తుంది. ఇది మెడ వెనుక భాగంలో కినిపిస్తే దాన్ని 'సర్వైకల్ స్పాండిలోసిస్' అంటారు. కొందరిలో ఇది పుట్టకతో వచ్చే సమస్యల వల్ల కూడా రావచ్చు. మెడభాగంలో నొప్పి మొదలై, వేళ్ల చివరల్లో తిమ్మిర్లు, మొద్దుబారినట్లుగా ఉండటం వంటి సమస్య వచ్చి, నడక కూడా కష్టమైతే ఆ కండిషన్‌ను 'మైలోపతి' అంటారు. ఇలాంటప్పుడు వెంటనే సర్జరీ చేయాల్సిన అవసరం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చేయి లాగడం, మెడలోని వెన్ను పూసలు నొక్కుకుపోయి అది పెరాలిసిస్‌గా మారకుండా ఉండేందుకు రైడా శస్త్ర చికిత్స చేయాల్సి రావచ్చు.

"వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్"

'వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్ధులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వృత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.



డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలన లో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవుపూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు.

వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.

ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

-పింగళి భాగ్యలక్ష్మి 9704725609

సెర్వైకల్ క్యాన్సర్‌పై అశ్రద్ధ తగదు

- **అవగాహన ప్రధానం**
- **మహిళలల్లో ముందుజాగ్రత్త అవసరం**

నవతెలంగాణ-నిజామాబాద్

ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా మనదేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వైకల్ క్యాన్సర్)తో మరణించే మహిళలు అత్యధికంగా ఉంటున్నారు. టీకా ద్వారా ముందుగానే నిరోధించే అవకాశం ఉన్న తొలి క్యాన్సర్ రకం కూడా ఇదే. దీని నివారణకు రెండు టీకాలు ఉన్నాయి. అయినా దేశంలో ఏటా లాక్షా 40 వేల మంది మహిళలకు ఇది సోకుతోందని, ఇందులో 76 వేల మంది వ్యాధితో పోరాడి మరణిస్తున్నారని 'సెర్వైకల్ క్యాన్సర్ ఫ్రీ కొలియేషన్' గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పూర్తిగా నిరోధించలేనప్పటికీ, అవగాహన పెంపొందించుకోవడం ద్వారా దీనివ్ల కలిగే నష్టాన్ని బాగా తగ్గించుకోవచ్చని నిపుణలు అంటున్నారు.

గర్భాశయాన్ని, జననాంగాన్ని కలిపే సెర్విక్స్ (గర్భాశయ ముఖద్వారం) కణజాలంలో చోటు సేసుకునే క్యాన్సర్‌ను సెరైకల్ క్యాన్సర్ అంటారు. ఇది చాలా నెమ్మదిగా వృద్ధి చెందుతుంది. ఎలాంటి లక్షణాలూ కనిపించపోవచ్చు. క్రమంతప్పని పాప్ టెస్టుల (గెర్విక్స్ నుంచి కణజాలాన్ని సేకరించి మైక్రోస్కోప్ కింద పరీక్షించడం) ద్వారా దీన్ని గుర్తించవచ్చు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌పెక్షన్ దీనికి ప్రధాన కారణం.

గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్‌కు సంబంధించి మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. కానీ జననాంగం నుంచి అసాధారణ బ్లీడింగ్ వంటి అత్యంత సాధారణ లక్షణాలు కనపడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో క్యాన్సర్ బాగా మదిరి పోయే వరకు బ్లీడింగ్ లాంటివి ఉండవచ్చు. కలయిక అనంతరం, శుభ్రం చేసుకునేటప్పుడు, పెల్విక్ ఎగ్జామ్‌లో సాధారణ రుతుచక్రంలో కనిపించే మాదిగిగా బ్లీడింగ్ కనిపిస్తుంది. పీరియడ్స్ ఎక్కువ రోజులు కొనసాగుతాయి. గతంలోకన్నా పరిస్థితి బాధగా ఉంటుంది. ఈ హెచ్‌పివిట్రాన్స్ మిషన్‌కు ప్రధాన కారణం, లైంగిక సంపర్కం కారణంగా వ్యాప్తి చెందే వైరస్ సాధారణంగా మహిళలు హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కోనే శక్తిని కలిగి ఉంటారు. కాని కొన్ని సందర్భల్లో ఈ వైరస్ క్యాన్సర్‌కు దారితీస్తుంది. పొగతాగే మహిళలకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్న స్త్రీలకు, దీర్ఘకాలంపాటు కుటుంబ నియంత్రణ మాత్రలు ఉపయోగించేవారికి, హెచ్‌ఐవి ఇన్‌పెక్షన్ ఉన్న వారికి సర్జికల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి.

ఈ వ్యాధి కొంత మంది మహిళలకు మాత్రమే ఎందుకు వస్తుంది? ఇతరులకెందుకు రాదు? అనే విషయాన్ని వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేకపోతున్నాడు. నిర్ధిష్ట సమస్యలున్న మహిళలు మిగతావారి కన్నా ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడే అవకాశాలున్నాయి. హెచ్‌పివి అనే వైరస్‌తో వచ్చే ఇన్‌ఫెక్షన్ దాదాపు అన్ని రకాల సెర్వైకల్ క్యాన్సర్లకూ ప్రధాన కారణమని అధ్యేయనాల్లో వెల్లడైంది. పలువురు వయోజనులు తమ జీవితంలో ఏదోఒక దశలో హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌కు గురవుతూనే ఉన్నా చాలా ఇన్‌ఫెక్షన్‌లు తమకు తాముగానే వాడి తగ్గించుకోగలుతారు. ఆ విధంగా తొలగిపోని హశ్రీచ్‌పివి ఇన్‌ఫెక్షన్ కొంతమంది మహిళల్లో సైర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతుంది.

నిర్థారణ పరీక్షలు : సెర్విక్స్ నుంచి డాక్టర్‌గానీ, నర్సుగానీ పాస్ టెస్టుకోసం నమూనా కణాన్ని సేకరిస్తారు. ఈ నమూనాలో సర్వైకల్ క్యాన్సర్ కణాలు అసాధారణ కణాల ఉనికి కోసం ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సకాంలో చికిత్స అందకపోతే ఈ కణాలు తర్వాతి కాలంలో క్యాన్సర్‌గా మారుతాయి.

సెర్వైకల్ ఎగ్జామ్ : సెర్విక్స్‌ను చూసేందుకు డాక్టర్ కలోస్కోప్ వినియోగిస్తారు. ఇందులో ప్రకాశవంతమైన కాంతిని అందించే లైట్‌తో కూడిన మాగ్నిపైయింగ్ లెన్స్ ఉంటాయి. దీంతో కణజాలాన్ని సులభంగా చూడవచ్చు.

టిష్యూ శాంపిల్ : క్యాన్సర్ కణాలకోసం టిష్యూను తొలగించి చూడటాన్ని బయప్సి అంటారు. దీనికి తొలిదశలో చికిత్స సాధారణంగా సర్జరీ (టోకల్ ఎగ్జిషన్‌తో సహా) వ్యాధి ముదిరినదశలో కియోథెరపీ గానీ, రేడియెథెరపీ గాని అయి ఉంటుంది. ఇది సర్జరీ, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ లేదా వాటి సమ్మకరంగా ఉంటుంది. చికిత్స ఎంపిక అవకాశం. ట్యూమర్ పరిమాణంపై, క్యాన్సర్ విస్తరణ గర్భధారణ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

నివారణ ఇలా : క్రమం తప్పకుండా పాస్‌టెస్టు స్క్రీనింగ్ చేయించుకోవాలి. హెచ్‌పివి టీకా తీసుకోవాలి. లైంగిక భాగస్వాములు ఎక్కువమంది ఉండకుండా చూసుకోవాలి. ఇతరులతో లైంగిక చర్యలో పాల్గొన్నప్పుడు కండోమ్ ఉపయోగించాలి. ఎస్‌టిఐ (లైంగికంగా సంక్రమించే ఇన్‌పెక్షన్లు) లక్షణాలు ఉన్న వారితో సన్నిహిత లైగింక సంబంధాలకు దూరంగా ఉండాలి.

మరికొన్ని అవకాశాలు: ఒక ఇల్లో తల్లికి గానీ, సోదరికి గానీ సరైకల్ క్యాన్సర్ ఉంటే కుంటుంబంలో మిగతా మహిళలకు వచ్చే అవకాశం మూడు రెట్లు ఉంటుంది. క్రమం తప్పకుండా సెర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించు కోవడం ద్వారా మహిళ సెర్వైకల్ క్యాన్సర్ ముప్పును తగ్గించుకో వచ్చు. అసాధారణం సర్వైకల్ కణాల మార్పులను సత్వరమే గుర్తించ గలిగితే అలా మార్పు చెందిన కణాలు క్యాన్సర్ కణాలుగా మారకముందే వాటిన తొలగించడం, హతమార్చడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.

సెర్వైకల్ క్యాన్సర్ మరణాలలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ వ్యాధితో మరణిస్తున్న మహిళల్లో 28 శాతం మంది చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఇండోనేషియా, థార్‌లాండ్, భారతదేశాలకు చెందిన వారే. ఈ నివేదిక ప్రకారం ఏటా లక్షల కొత్తకేసులు నమోదవుతున్నాయి. పూర్తిగా నిరోధించగలిగిన ఈ వ్యాధి దిగువ, మధ్య తరగతి ఆదాయ మహిళలకు సంబంధించి రెండో అతిపెద్ద క్యాన్సర్ కిల్లర్‌గా మారింది. జీవితంలో కీలకదశలో వీరే మణిస్తున్నారు. కాబట్టి మహిళలు క్యాన్సర్ నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దానిని నివారించవచ్చు